## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక :119 బుధవారం, నవంబర్ 27, 2024 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2




## ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం


సేకరణ కేంద్రాల వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలి

ఇన్‌చార్జి మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

రైతు పండగను కలెక్టర్లు విజయవంతం చేయాలి

హైదరాబాద్: రాష్ట్రంలో ధాన్యం సేకరణను త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లతో పాటు పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ సజావుగా సాగేలా పర్యవేక్షించేందుకు జిల్లాల వారీగా నియమితులైన ఇన్‌చార్జి మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం..మంగళవారం పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, సీఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం కొనుగోలు, చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. సన్న, దొడ్డు రకాలను వేరువేరుగా సేకరించాలని, ధాన్యం విక్రయించిన

(మిగతా 2వ పేజీలో)



## హైటెక్ సిటీ తరహాలో... అమరావతిలో డీప్ టెక్నాలజీ బిల్డింగ్

నూతన ఐటీ పాలసీపై సీఎం చంద్రబాబు సమీక్ష

డీప్ టెక్నాలజీ బిల్డింగ్ కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్న సీఎం

భవిష్యత్ అంతా డీప్ టెక్నాలజీదేనని వెల్లడి .. సమీక్షకు హాజరైన ఐటీ మంత్రి నారా లోకేశ్

హైదరాబాద్ నగరానికి హైటెక్ సిటీ ఎలా వన్నె తెచ్చిందో అందరికీ తెలిసిందే. అయితే, ఏపీ రాజధాని అమరావతిలోనూ హైటెక్ సిటీ తరహాలో డీప్ టెక్నాలజీ ఐకానిక్ బిల్డింగ్ నిర్మించేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ నూతన ఐటీ పాలసీపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీప్ టెక్నాలజీ బిల్డింగ్ అంశం ప్రస్తావనకు వచ్చింది. గతంలో హైదరాబాదులో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు హైటెక్ సిటీ తీసుకువచ్చామని చంద్రబాబు తెలిపారు. భవిష్యత్ అంతా డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని, డీప్ టెక్నాలజీతో కలిగే అవకాశాలను అందిపుచ్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ దిశగా అమరావతిలో డీప్ టెక్నాలజీ భవనం నిర్మిస్తున్నామని చెప్పారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కాగా, ఈ సమీక్ష సమావేశంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు.



### తెలంగాణలో కులగణన చరిత్రాత్మకం!

అధికారంలోకి వచ్చిన ప్రతి రాష్ట్రంలో చేస్తాం..

కుల గణన ఆధారంగా విధానాలు రూపొందిస్తాం

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

కులగణన అంటే బీజేపీకి భయమని విమర్శ



### ఫడణవీసే కొత్త సీఎం!

ప్రకటనకు మరో 3 రోజులు?

సీఎం పదవికి శిందే రాజీనామా.. ఆపద్ధర్మ సీఎంగా కొనసాగింపు



### విపక్షాలు వికృతంగా ప్రవర్తిస్తున్నాయి

అధికారులపై దాడులు చేయించడం తగదు

విపక్షాలకు మంత్రి కోమటిరెడ్డి హితవు

## బీఆర్‌ఎస్ వెంట్రుకను కూడా పీకలేదు

సిరిసిల్లకు సన్నాసి కలెక్టర్‌ను తీసుకొచ్చారు

శైలజ మృతి ప్రభుత్వ హత్య: కేటీఆర్



హైదరాబాద్, నవంబరు 26 : ‘ఆరు గ్యారెంటీలు నూరు రోజుల్లో అమలు చేస్తామని అర గ్యారంటీగా మహాలక్ష్మి కింద మహిళలకు ఉచిత బస్సు అమలు చేశారు. మాట్లాడితే కేసులు పెడుతున్నారు. నన్ను కూడా ఎట్లా పట్టుకోవాలి? ఎట్లా కేసులు పెట్టాలోనని చూస్తున్నారు. పెట్టుకుంటే పెట్టుకోనీ పర్వాలేదు. ఒక్కొక్కటిగా చేస్తున్న తప్పులు, అరాచకాలు, అవినీతి, అక్రమాలు తప్పకుండా బయట పెడుతూనే ఉంటాం. ఎవరి అయ్యకూ భయపడబోం’ అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 29న చేపట్టనున్న దీక్ష దివస్ సందర్భంగా మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో, హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సిరిసిల్లలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా, తెలంగాణ భవవన్‌లోనూ కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 నిబంధన ఆ?ధారంగానే తెలంగాణకు సాధించుకున్నామని, అంబేద్కర్ చూపిన బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదం స్ఫూర్తితో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం అంబేద్కర్‌కు రుణపడి ఉంటామన్నారు. సిరిసిల్ల ప్రజల కోరిక, కేసీఆర్ దయతో ఏర్పడిన రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టరేట్ అద్భుతంగా కట్టుకున్నామని, ఒక కాంగ్రెస్ కార్యకర్త కలెక్టర్‌గా వచ్చి కూర్చున్నాడని అన్నారు. బీఆర్‌ఎస్ నాయకులను సీదా పార్టీ మారాలని కలెక్టర్ చెబుతాడా? అని ప్రశ్నించారు. ఇలాంటి సన్నాసులను తీసుకొచ్చి కక్ష సాధింపుతో రాజకీయం చేస్తున్నారని, అయినా.. బీఆర్‌ఎస్ వెంట్రుక కూడా ఎవడూ పీకలేడని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి కాదు, వాని తాత, జేజమ్మ దిగివచ్చినా రాజన్న సిరిసిల్ల జిల్లాలో బీఆర్‌ఎస్ కార్యకర్తలను ఏమీ చేయలేన్నారు. 29ని దీక్షా దివ్‌సగా,

(మిగతా 2వ పేజీలో)

## జల్‌జీవన్ మిషన్‌కు నిధులివ్వండి

సురక్షిత తాగునీటికి సహకరించండి.. ఏఐబీ ప్రాజెక్టుల గడువు పెంచండి

రీయింబర్స్‌మెంట్ కాదు.. రాష్ట్రానికి ముందస్తు నిధులు ఇచ్చేలా చూడండి

కరువు జిల్లాల్లో ఉపాధి నిధులు పెంచాలి.. కొత్త పనులు చేపట్టేందుకూ చాన్సివ్వండి

‘పిఠాపురం’లో రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మించండి.. పర్యాటక ప్రాజెక్టులకు ఊతమివ్వండి

కేంద్ర మంత్రులకు పవన్ వినతులు.. ఢిల్లీలో డిప్యూటీ సీఎం సుడిగాలి పర్యటన



న్యూఢిల్లీ, నవంబరు 26 : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళవారం ఢిల్లీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన అనేక అంశాలను వారితో ప్రస్తావించి.. ఆయా సమస్యల పరిష్కారానికి సహకరించాలని విన్నవించారు. నిధులు, పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధి, ఉపాధి హామీ పనులు, రాష్ట్రంలో ‘జాతీయ పర్యాటక యూనివర్సిటీ’ ఏర్పాటు సహా అనేక అంశాలను ప్రస్తావించారు. తొలుత కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయిన పవన్ కల్యాణ్ రాష్ట్ర ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు జల్‌జీవన్ మిషన్ ద్వారా నిధులు సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు. 2019–2024 మధ్య అందించిన

(మిగతా 2వ పేజీలో)

# ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

రైతుకు చెల్లింపులు వెంటనే పూర్తి చేయాలని, సన్న రకాలకు బోనస్ కూడా త్వరగా చెల్లించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్నిరకాల మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఉమ్మడి జిల్లాల వారీగా ప్రతిరోజూ నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

**అక్రమాలకు పాల్పడే మిల్లర్లను ఉపేక్షించొద్దు**

అక్రమాలకు పాల్పడే మిల్లర్లను ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని, కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు రవాణా సమస్యలు తలెత్తకుండా తగినన్ని లారీలు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. సన్నాలకు బోనస్‌గా క్వింటాల్‌కు రూ.500 చెల్లిస్తుండడంపై రైతులు ఆనందంతో ఉన్నారని సీఎం వ్యాఖ్యానించారు. 'రాష్ట్రంలో 66 లక్షల ఎకరాల్లో ధాన్యం పండించారు. ఇంకా 20 లక్షల ఎకరాల్లో పంట కోయాల్సి ఉంది. సరిహద్దు జిల్లాల్లో నుంచి బోనస్ కోసం ధాన్యం రాష్ట్రంలోకి వస్తోంది. ఆ ధాన్యం విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి. 30న మహబూబ్‌నగర్‌లో రైతు పండగను జరుపబోతున్నాం. దీన్ని కలెక్టర్లు విజయవంతం చేయాలి' అని సీఎం కోరారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అందిస్తున్న సౌకర్యాలపై ప్రజల్లో ప్రచారం చేయాలని సూచించారు.

# విపక్షాలు వికృతంగా ప్రవర్తిస్తున్నాయి


హైదరాబాద్, నవంబరు 26 : రాష్ట్రంలో విపక్షాలు వికృతంగా ప్రవర్తిస్తున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు. రైతులకు లాభదాయకమైన నష్ట పరిహారం ఇచ్చి భూసేకరణ చేయాలని ప్రయత్నిస్తుంటే అధికారులపై దాడులు చేసి చంపించేందుకు ప్రతిపక్షాలు తెగబడుతున్నాయన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని ఆయన విపక్షాలకు హితవు పలికారు. ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వం చ్టేస అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. జాతీయ రహదారుల పురోగతిపై సచివాలయంలో మంగళవారం మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. నత్తన నడకన సాగుతున్న జాతీయ రహదారులను వేగంగా పూర్తి చేయిస్తామన్నారు. ఎన్.హెచ్-163 హైదరాబాద్ -మన్నెగూడ సెక్షన్ పనుల ఒప్పందం జరిగిమూడేళ్లు అవుతున్నా పనుల పురోగతి లేదని అధికారులను మంత్రి నిలదీశారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి (158.64 కి.మీ) సాధ్యమైనంత త్వరగా డీపీఆర్ పూర్తి చేసి డిసెంబర్ చివరి వారంలో లేదా జనవరి మొదటి వారంలో టెండర్లు పిలిచేలా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.


# జల్‌జీవన్ మిషన్‌కు నిధులివ్వండి

కనెక్షన్లలో కొళాయిల సామర్థ్యం, నీటి నాణ్యత అంశంలో సమస్యలు గుర్తించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సర్వే ప్రకారం 29.79 లక్షల కుటుంబాలకు కొళాయి కనెక్షన్లు లేవని, అలాగే 2.27 లక్షల పంపులు పనిచేయడం లేదని, మరో 24 వేల కొళాయిలకు అవసరమైన నీటిని సరఫరా చేయడం లేదని వివరించారు. జల్‌జీవన్ మిషన్ లక్ష్యాలను సాధించేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని, దీనికి కేంద్ర సహకారం అవసరమన్నారు.

**అంచనా వ్యయం పెంచాలి!**


ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ నిధులతో చేపడుతున్న పలు నిర్మాణాలకు అంచనా వ్యయం పెంచడంతో పాటు కొత్త పనులకు అవకాశమివ్వాలని పవన్ కల్యాణ్ కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరారు. ఉపాధి పనుల్లో భాగంగా పీఎం ఆవాస్ యోజన ద్వారా ఇళ్లు నిర్మించుకోవడానికి వంద రోజుల పని దినాలు అదనంగా కల్పించాలని కోరారు. ఉపాధి నిధులతో శ్మశాన వాటికలు, పంచాయతీ భవనాలకు ప్రహరీల నిర్మాణం, ఆరోగ్య ఉపకేంద్రాలు, గ్రామాల్లో తాగునీటికి అవసరమైన పనులు చేసేందుకు అవకాశం ఇవ్వాలని విన్నవించారు. కరువు జిల్లాల్లో చేపట్టే ఉపాధి హామీ పనులకు రాష్ట్ర వాటా నిధులను తగ్గించి 90:10 దామాషా ప్రకారం కేటాయింపులు జరపాలని కోరారు.





# రంగారెడ్డి జిల్లాలో రాక్షస గుళ్ళు .. రక్షాస గుళ్ళలో నిక్షిప్తమైన బృహత్ శిలా నాగరికత

క్రీస్తుకు పూర్వం 500 ఏళ్ల నాటి అతి ప్రాచీన బృహత్ శిలా యుగపు సమాధులు, ద్రావిడ నాగరికతకు చెందిన ప్రజల సమాధులు రంగారెడ్డి జిల్లాతో పాటు తెలంగాణ లోని అన్ని జిల్లాల్లో ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా లోని తక్కళ్లపల్లి, కొత్తపల్లి, గూడూర్, శాయిరెడ్డి గూడ గచ్చిబౌలి లో బయట పడ్డ ద్రావిడ నాగరికతకు చెందిన సమాధులను కైరన్లు లేక రాక్షసగుళ్లు. రక్కిసలు అని పిలుస్తారు. ఈ పదాలకు పెద్ద రాళ్లు అని అర్థం. ఇటువంటి సమాధులు దక్షిణాపథమంతా ఉన్నట్లు తెలుస్తుంది. రాక్షసగుళ్ల సిస్తులు డాల్మెన్ల గురించి శాస్త్రజ్ఞుల పరిశోధనల్లో అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి. రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని రాక్షస గుళ్ళ గురించి గ్రామీణ పునర్నిర్మాణ సంస్థ ప్రొఫెసర్. ఎం. ఎ. విండి నేతృత్వంలోని బృందం పరిశోధనలు చేసింది. గచ్చిబౌలిలోని కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆవరణలో ఉన్న ఆదిమ మానవుల సమాధుల తవ్వకాలను ప్రొఫెసర్. కె.పి. రావు నిర్వహించారు. ఖమ్మం జిల్లా జానంపేట లోని సమాధులను గతంలో అమెరికాకు చెందిన ప్రొఫెసర్ థామస్ లేవీ అద్వర్యంలోని బృందం పరిశీలించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తుంది. తెలుగు, తమిళ, కన్నడ జాతుల ప్రజలు ద్రావిడ ప్రజలు ఈ మూడు భాషలు ఒకే ద్రావిడ కుటుంబం నుంచి ఆవిర్భ వించాయి. తెనుగు ప్రజల . ఆదిమ నివాసస్థలం తెలంగాణ తెనుగు క్రమంగా తెలుగుగా మారింది. అందు నుండే తెలగాలు, తెలంగాణ, తెలంగాణ్యులు (బ్రాహ్మణుల్లో ఒకశాఖ) తెలిగిరి, త్రిలింగ దేశం మొదలైన పేర్లు" ఏర్పడ్డాయి. బర్మా (మయన్మార్) లోని తైవాంగ్ ప్రజలు ప్రాచీన తెలుగు జాతికి చెందినవారని " ఆంధ్రుల సంక్షిప్త చరిత్ర ద్వారా తెలుస్తుంది . ఈ అతి ప్రాచీన నాగరికతకు చెందిన సమాధులు ఊరుకొండ, డోర్నకల్లు, బేగంపేట, మౌలాలి , గుండాల , అమ్రాబాద్, మన్ననూర్. ఏలేశ్వరం లో కూడా బయల్పడనట్లు చరిత్ర వల్ల తెలుస్తుంది. తెలంగాణలో 12 రకాల రాక్షసగుళ్లు ఉన్నాయి. ద్రావిడ భాషలు మాట్లాడే ప్రాంతాల్లో ఇవి విస్తారంగా ఉన్నందున వీటిని మధ్యధార జాతుల వారు నిర్మించి ఉంటారని ఆంధ్రుల చరిత్ర చెబుతోంది. భూమిలో కట్టిన గృహంలో శవాన్ని ఉంచి ఆవ్యక్తి పరలోక యాత్ర సుఖంగా జరగడానికి కొంత ధాన్యం, మట్టి పాత్ర మంచినీరు. కొన్ని నాణాలు, ఆవ్యక్తివాడిన పనిముట్లు ఆయుధాలు, ఆభరనాలు వేసి సమాధి నిర్మించే వారని చరిత్ర చెబుతోంది. ఈ రాక్షసగూళ్ళలో బయల్పడిన కుండుల పై గల చిహ్నాలు హరప్పా, మొహంజోదారో శిథిలాల్లో దొరికిన చిహ్నాలను పోలి ఉన్నాయని చెబుతున్నారు. సమాధులపై ఉన్న బండలకు రంధ్రము ఏర్పాటు చేయుట వల్ల ఆ రంధ్రం నుండి ప్రేతాత్మ సమాధి నుండి బయటకు వెళ్ళి సంచారం చేసి తిరిగి రాతి పలక కు ఏర్పరిచిన రంధ్రం నుండి సమాధికి చేరుకుంటుందని ఆనాటి ప్రజలు విశ్వసించే వారట! వివిధ రకాల బృహత్ శిలాయుగపు సమాధుల నిర్మాణ పద్దతులు ఆనాటి ప్రజలకు మృతజీవితంపై ఉన్న విశ్వాసం పితృదేవతారాధన గురించి తెలుస్తుంది. శాస్త్రీయంగా పరిశీలిస్తే వీరికి గణిత , ఖగోళ, జ్యోతిష్య శాస్త్రాలలో పరిజ్ఞానం ఉందని తెలుస్తుంది. సాధారణంగా శవం తలభాగం దక్షిణం వైపు ఉంచడం కనిపిస్తుంది. ఆంధ్రులు దక్షిణ దేశానికి రాకముందే ద్రావిడ కుటుంబానికి చెందిన తెలుగు ప్రజలు తెలంగాణ ప్రాంతంలో నివసిస్తుండే వారిని వారి నాగరికత వల్ల వ్యవసాయం, ఇనుప పనిముట్లు కలిగి ఉండేవారని స్పష్ట మవుతుంది. నాటి సమాధులను బట్టి ఈ ప్రాంతం. లో ద్రావిడులు స్థిం నివాసం ఏర్పరచుకొన్నట్లు అర్థ మవుతుంది. రక్కిసల్లో అభరణాలు నిధులు ఉంటాయని కొందరు సమాధులను తవ్వి అందులో ఉన్న కుండలు 'పనిముట్లు, . ఆయుదాలు వగైరా సామాగ్రిని పడగోట్టి పడేశారు. రియల్ ఎస్టేట్ రాకతో యాచారం మండలంలోని రాక్షసగుళ్లను తవ్వి వేసి చదును చేసి వెంచర్లుగా చేశారు. ఇటువంటి సమాధులను కట్టుకునే కళను మనకు అప్పటి యూరోపియన్లు సేర్పారని ముక్యంగా దక్షిణ భారతంలోనే ఈ రాకాసి గుళ్లను నిర్మించే సంప్రదాయం యూరోప్ నుంచి వచ్చిందని మన ఇతిహాస పరిశోధకులు చెబుతుంటారు. పూర్వకాలంలో యూరోపియ్లుకు, దక్షినా భారతానికి (ద్రావిడులకు) సంబంధాలున్నాయని రాక్షస గుళ్లవల్ల అర్ధమవుతుంది. నల్గొండ జిల్లా పానగల్ మ్యూజియంలో ఆదిమానవుల సమాధుల నుండి తవ్వి తీసిన చిత్రాలు పనిముట్లు, పూసలు శవపేటికల చిత్రాలు భద్రపరిచారు.



**కట్టెకొమ్ముల జగన్‌రెడ్డి,**
**స్వతంత్ర జర్నలిస్ట్**










## చేరెడ్డి మంజుల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన కొమెర

జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 26.విజయవాడలో మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ శిల్పారామం ఆర్ట్స్ క్రాఫ్ట్స్ కల్చరల్ సొసైటీ నూతన చైర్ పర్సన్ గా రెంటచింతల మండలానికి చెందిన టీడీపీ మహిళా నేత చేరెడ్డి మంజుల ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు కార్యక్రమానికి హాజరై పూల బొకే ఇచ్చి ఆమెకు తన హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.



## కార్తీక మంగళవారం సందర్భంగా కీర్తిశేషులు ఓగిరెడ్డి గోవిందరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీనివాసరెడ్డి శ్రీమతి త్రివేణి దంపతులు చేతులు మీదగా స్వాములు కి అన్నదానం

జనసముద్రం న్యూస్: బిక్కవోలు,నవంబర్:26తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది.. 32వరోజు మాలధారణ చేసిన స్వాములు కి కార్తీక మంగళవారం సందర్భం గా కీర్తిశేషులు ఓగిరెడ్డి గోవిందరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు ఓగిరెడ్డి శ్రీనివాస రెడ్డి స్వామి శ్రీమతి త్రివేణి దంపతులు వారి మనవడు హశ్వాద్ గౌతమ్, మనవరాలు శాద్విక్, భిక్ష ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం కార్యక్రమంలో సుమారు గా 120 మంది స్వాములు ఓగిరెడ్డి శ్రీనువాసరెడ్డి శ్రీమతి త్రివేణి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యు లు, బంధువులు, స్నేహితులు, పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ల రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతు ఈ అన్నదాతలు కు ఆ అయ్యప్పస్వామి వారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులు కి ధన్యవాదాలు తెలియ జేశారు. అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉందిఅని భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు.



## చేరెడ్డి మంజుల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు

జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 26.

విజయవాడలో మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ శిల్పారామం ఆర్ట్స్ క్రాఫ్ట్స్ కల్చరల్ సొసైటీ నూతన చైర్ పర్సన్ గా రెంటచింతల మండలానికి చెందిన టీడీపీ మహిళా నేత చేరెడ్డి మంజుల ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా టీడీపీ నాయకులు పొంగులూరి అంజయ్య , కంభంపాటి అనిల్, గోరంట్ల నాగేశ్వరరావు లు ఆమె ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై దంపతులను శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు వారి వెంట ఉన్నారు.



## శ్రీ అయ్యప్పస్వామి నూతన ఆలయంనకు లక్ష పద్దెనిమిది వేల రూపాయలు విరాళం సమర్పించిన సబ్బేళ్ళ సత్యనారాయణ రెడ్డి శ్రీమతి లక్ష్మీ సాహిత్య దంపతులు

జనసముద్రం న్యూస్: బిక్కవోలు, నవంబర్:26తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉంది.ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి గురుస్వామి ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ బలభద్రపురం గ్రామానికి చెందిన కీర్తిశేషులు సబ్బేళ్ల శ్రీనివాసరెడ్డి(కూరగాయల శ్రీను) శ్రీమతి విమలావతి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు సబ్బేళ్ళ సత్యనారాయణ రెడ్డి(ఎస్. వి.వి)శ్రీమతి లక్ష్మీ సాహిత్య దంపతులు వారి కుమార్తెలు కార్తీకవైష్ణవిశ్రీ విద్యారెడ్డి,ఫణివర్షితరెడ్డి, ఆలయ నిర్మాణం నిమిత్తం లక్షపద్దెనిమిది వేలరూపాయలు విరాళంగా అందజేశారు అని వారికి వారి కుటుంబానికి ఆ అయ్యప్పస్వామి వారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆ స్వామి వారిని కోరుకంటున్నాము అని. వారి కుటుంబానికి ధన్యవాదాలు తెలితజేశారు.అలాగే విరాళాలు ఇచ్చే భక్తులు కమిటీ వారికి అందజేసి కమిటివారికి సహకరించి ఆలయ అభివృద్ధి కి తోడ్పడాలని కోరుతున్నారు..

# ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వ్యక్తికి “వాసుపల్లి రూ. 5000 సాయం

**- సూపర్ సిక్స్ ను తక్షణమే అమలు చేయాలి**

**- జగనన్న ప్రారంభించిన అభివృద్ధి పనులు కొనసాగించాలి**

**మాజీ ఎమ్మెల్యే “వాసుపల్లి” గణేష్ కుమార్**



జనసముద్రం న్యూస్, అశీల్మెట్ట,విశాఖపట్నం,నవంబర్26

ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆదుకున్నారు. పేదవాళ్లకి అందిస్తున్న సహాయ సహకారంలో భాగంగా 38 వ వార్డుకు చెందిన చేపల బంగారు రాజుకు రూ. 5000 ల నగదు ను మంగళవారం ఆశీలమెట్ట కార్యాలయంలో వాసుపల్లి అందజేశారు. మదర్ థెరిస్సా, బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో పేదలకు అందిస్తున్న ఆర్థిక సాయం తనకెంతో సంతృప్తినిస్తుందని వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి మెరుగైన విద్యా, వైద్యం పేదలకు అందించారని, అలాగే ప్రతి మధ్య పేద తరగతి కుటుంబాలకు ఎన్నో సంక్షేమ పథకాలు రూపాయి అవినీతి లేకుండా వాలంటరీ వ్యవస్థ ద్వారా అందించారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి అర్థ సంవత్సరం గడిచినప్పటికీ పేదవాడికి ఒక్క సంక్షేమం కూడా అందలేదని విమర్శించారు. జగనన్న హయంలో రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసిన మెడికల్ కాలేజీలు, నూతన పోర్టు నిర్మాణాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారులకు అందాల్సిన భరోసా, బడ్జెట్లో నిధులు కూడా కేటాయించలేదని వాసుపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అని హామీలిచ్చి ఆరు నెలలు గడుస్తున్న ఒక్క సిక్స్ కూడా కొట్టలేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పునరాలోచన చేసి జగనన్న అందించిన సంక్షేమ ఫలాలు పేదలకు చేరవేసేలా చూడాలని హితవు పలికారు. కార్యక్రమంలో 37 వార్డు కార్పొరేటర్ జానకిరామ్, 29 వార్డు అధ్యక్షులు పీతల వాసు, 35 వార్డు అధ్యక్షులు కనకా రెడ్డి, లింగం శ్రీను, దక్షిణ నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు ముజీబ్ ఖాన్, మహేష్ బాబు ఫ్యాన్స్ ప్రెసిడెంట్ అప్పారావు, గనగళ్ల రామరాజు, చింతకాయల వాసు ఆకుల శ్యామ్ తదితరులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.





## చేరెడ్డి మంజుల రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జూలకంటి దంపతులు

జనసముద్రం న్యూస్, వెల్దుర్తి, మాచర్ల, నవంబర్ 26.

ఆంధ్రప్రదేశ్ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్‌కల్చరల్ సొసైటీ నూతన చైర్ పర్సన్ గా భాద్యతలు చేపట్టిన రెంటచింతల మండలానికి చెందిన టీడీపీ మహిళా నేత చేరెడ్డి మంజులా రెడ్డి కి మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి దంపతులు విజయవాడ లో మంగళవారం జరిగిన ఆమె ప్రమాణ స్వీకారానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

## గుండెపోటుకు గురై మరణించిన ఎంపీడీవో కార్యాలయ ఏవో గురు ప్రసాద్

## గురు ప్రసాద్ మరణాన్ని నమ్మలేకపోతున్నాం ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి

లక్కిరెడ్డి పల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రంలో నవంబర్ 26



లక్కిరెడ్డిపల్లె ఎంపీడీవో కార్యాలయంలో ఏ ఓ గా విధులు నిర్వర్తిస్తున్న గురు ప్రసాద్ (58) మంగళవారం గుండెపోటు గురై హఠాన్మరనం పొందారు. ఈ సంఘటన మండలంలోని ప్రభుత్వ కార్యాలయ ఉద్యోగులు లో తీవ్ర ఆందోళన కు గురయ్యారు. రోజులాగ్గే కార్యాలయానికి హాజరై విధులు నిర్వర్తిస్తూ ఒక మీడియా ఛానల్ తో మాట్లాడుతూ ఉన్నట్టుండి టేబుల్ పైనే గురుప్రసాద్ కుప్పకూలిపోవడం అందరిని విస్మయానికి గురిచేసింది. తోటి సిబ్బంది గురు ప్రసాద్ కి ఏమైందో తెలియక 108 ను పిలిపించి హుటాహుటిన లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించిగా అప్పటికే గురు ప్రసాద్ మృతి చెందినట్లు వైద్యులు తెలపడంతో తోటి ఉద్యోగులు, సిబ్బంది షాక్ గురైయ్యారు. ఎంపీడీవో కార్యాలయానికి రాగానే ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా పలకరిస్తూ చిరునవ్వులు చిందించే గురు ప్రసాద్ హఠాన్ మరణం తోటి ఉద్యోగ సిబ్బంది జీర్ణించుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గురు ప్రసాద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నామని తోటి సిబ్బంది గురు ప్రసాద్ భౌతిక కాయం వద్ద నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాలయం ఏ.వో. గురు ప్రసాద్ హఠాన్మరణం నమ్మలేకపోతున్నామని లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, జడ్పిటిసి రమాదేవి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య, సమరసింహారెడ్డి, స్థానిక ఏరియా ఆసుపత్రిలో గురు ప్రసాద్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గురు ప్రసాద్ భౌతికకాయాన్ని వారి బంధువులకు చేరేందుకు సిబ్బంది చొరవ చూపాలని సూచించారు.



## టీడీపీ మహిళా నేత చేరెడ్డి మంజుల ప్రమాణస్వీకారంలో పాల్గొన్న శొంటిరెడ్డి చిన నర్సిరెడ్డి

జనసముద్రంన్యూస్, నవంబర్ 26, పల్నాడు జిల్లా, రెంటచింతల. విజయవాడ లో మంగళవారం జరిగిన టిడిపి మహిళా నేత చేరెడ్డి మంజుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రెంటచింతల మండల పరిషత్ మాజీ అధ్యక్షులు శొంటిరెడ్డి చిన్న నర్సిరెడ్డి పాల్గొన్నారని మాచర్ల తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అల్లం బ్రహ్మ రెడ్డి తెలియజేశారు.



## రైతులకు డ్రిప్ పరికరాలను సరఫరా చేసిన ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమాల తిప్పేస్వామి

మడకశిర ప్రతినిధి జన సముద్రం దినపత్రిక, నవంబర్ 26,

మడకశిర పట్టణం యాదవ కళ్యాణమండపంలో 90% సబ్సిడీతో రైతులకు డ్రిప్పు పరికరాలు పంపిణీ చేసిన మడకశిర ఎమ్మెల్యే టీటీడీ బోర్డు మెంబర్ ఎంఎస్ రాజు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత హయంలో రైతులకు ఒక్క మీటర్ డ్రిప్పు పరికరాలు కూడా ఇవ్వకుండా రైతులను నిలువునా దోపిడీ చేసి మోసం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు,ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల కష్టాలను ఇబ్బందులను గ్రహించి గత తెలుగుదేశం ప్రభుత్వ హాయంలోనూ మరియు ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హత ఉన్న ప్రతి రైతుకు సబ్సిడీతో డ్రిప్పు పరికరాలు పంపిణీ చేయడం జరుగుతుందని ప్రతి ఎకరాకు డ్రిప్పు పరికరాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి ,మండల కన్వీనర్లు ఎ పి ఎం ఐ సి, పి డి మరియు మడకశిర తెలుగుదేశం పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

**అగలి మోడల్ స్కూల్ నందు ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పిటిసి ఉమేష్**

**తాహసిల్దార్ కార్యాలయం నందు కార్యక్రమం నిర్వహించిన తాసిల్దార్ సుబ్బారావు**

అగలి ప్రతినిధి జన సముద్రం ,దినపత్రిక నవంబర్ 26,

మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ డి సుబ్బారావు మరియు తన సిబ్బంది కలిసి రాజ్యాంగ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు, అగలి మోడల్ స్కూల్ నందు మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా పాఠశాల ఉపాధ్యాయులు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు జడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని సూచించారు



## భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి

జనసముద్రం న్యూస్, మాచర్ల, నవంబర్ 26.

26-11-24 తేదీ అనగా మంగళవారం 75వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దళిత బహుజన భీమ్సేన,డప్పు మరియు జానపద కళాకారుల ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని పార్క్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళు లర్పించడం జరిగింది. ఈసందర్భంగా దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ... భారత రాజ్యాంగానికి 75 సంవత్సరాలు దేశ ప్రజలందరికీ న్యాయం స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం లను అందిస్తూ రూపొందించబడింది. 1949సంవత్సరంలో. నవంబర్ 26న ఆమోదించబడిన భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు పూర్తయిన ప్రపంచ దేశాలకు దీటుగా అతిపెద్ద రాజ్యాంగంగా రూపకర్తను స్మరించుకుంటూ విద్యార్థులకుచదువుతోపాటు భారత రాజ్యాంగం గొప్పతనం గురించి కూడా తెలుసుకోవాలని అన్నారు............డప్పు మరియు జానపద కళాకారులు రాష్ట్ర అధ్యక్షులు ఆదిరాల ఆదాం మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రజలకి అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగంలో ఓటు హక్కు కల్పించడం ప్రాథమిక హక్కులు సమానమైన హక్కులు ఆస్తి హక్కులు అదేవిధంగా ఎన్నో రచించి దేశానికి పెద్ద రాజ్యాంగం అందించినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి గొప్ప మహానుభావుడని అని మాచర్ల కన్నయ్య అన్నారు.



## అనుంపల్లి చెరువు ప్రెసిడెంట్ గా నడిపి లక్ష్మన్న

జనసముద్రం న్యూస్ నవంబర్ 26 ( పామిడి )

గుంతకల్లు నియోజకవర్గం, శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆయన తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సూచనల మేరకు గ్రామస్థుల ఒప్పందం మేరకు అనుంపల్లి గ్రామ చెరువు సర్పంచ్ గా నడిపి లక్ష్మన్న ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉప సర్పంచ్ గా కంచం సుంకయ్య ని గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మరియు రామగిరి గ్రామానికి చెందిన వి . నగేష్ ని చెరువు సర్పంచ్ గా మరియు బి. నరసింహులు ని ఉప సర్పంచ్ గా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా ఎన్నికైన సభ్యులు ఎమ్మెల్యే కి మరియు తనయుడు ఈశ్వర్ ని పూలమాల తో ఘనంగా సత్కరించారు..ఈ కార్యక్రమం లో అనుంపల్లి గ్రామ మరియు రామగిరి గ్రామ టిడిపి పెద్దలు మరియు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మద్ది ఆంజనేయస్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతి నిది జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మద్ది ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రధాన కార్యదర్శి కరాటం సాయి , జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము పూచికపాడు సత్యనారాయణ రాజు ,జనసేన నాయకులు కోన కుమార్ మరియు నాయకులు పాల్గొన్నారు..



## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ దొనకొండ ఎంపీపీ ఉష మురళిని పరామర్శించిన ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ దొనకొండ ఎంపీపీ ఉషా మురళి పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వారి వెంట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా రావడం జరిగింది



## అన్న సమారాధన ప్రారంభించిన తెల్లం బాలరాజు

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, నవంబర్ 26,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, బయ్యన్నగూడెం గ్రామంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమం ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే బాలరాజు, బయ్యన్నగూడెం లోని ప్రఖ్యాతిగాంచిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. కార్తీక మాసం చివరి మంగళవారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ధర్మకర్త బాలం దత్తుడు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. స్వయంభూగా వెలసిన స్వామివారి ప్రాశస్త్యాన్ని, ఆలయ స్థల పురాణాన్ని భక్తులకు తెలిసే విధంగా శిలాఫలకాన్ని ఏర్పాటు చేయాలి అని వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజుకు ఆయన సూచించారు. రెండువేల మందికి పైగా భక్తులకు కార్తీక మాసంలోని నాలుగు మంగళవారాలతో పాటు సంవత్సరం పొడవునా ప్రతి మంగళవారం ఐదు వందల మంది భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం స్ఫూర్తిదాయకమని కమిటీని ప్రశంసించారు. ముందుగా ప్రధాన అర్చకులు కొత్తలంక శివ సత్యనారాయణ చార్యుల ఆధ్వర్యంలో బాలరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్సిపి నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కార్మిక రైతాంగం పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి విడనాడాలి

**మోడీ హటావో దేశ్ బచావో...**

**అఖిలపక్ష కార్మిక వుసంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా సంఘాల నేతృత్వంలో కలెక్టరేట్ వద్ద మహాధర్నా**

**కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**



అన్నమయ్య కలెక్టరేట్ – జనసముద్రం దినపత్రిక నవంబర్, 26

కార్మిక, కర్షక కార్మిక రైతాంగం పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి విడనాడాలని మంగళవారం నాడు అఖిలపక్ష కార్మిక సంఘాల నేతృత్వంలో రాయచోటి కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. కర్షక కార్మిక పోరాటాలకు ఎలాంటి ప్రభుత్వాలైన పడిపోవాల్సిందే అని.. రైతాంగం కార్మికుల డిమాండ్స్ పరిష్కరించాలని న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వామపక్ష పార్టీలతో కలిసి పని చేస్తుందని తెలిపారు. నిత్యావసర ధరలు అమాంతంగాపెరిగిపోవడంతో.. సామాన్యమైన పేద మధ్య తరగతి కుటుంబాలు ఆకలి కేకలతోకొట్టుమిట్టాడుతున్నాయని, అలాంటి పేద మధ్యతరగతి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని, కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఐ సిపిఎం జిల్లా కార్యదర్శిలు.. పి ఎల్ నరసింహులు, శ్రీనివాసులు, ఏఐటీయూసీ సిఐటియుసి జిల్లా కార్యదర్శి సాంబశివ రామానుజులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తోపు కృష్ణప్ప లు మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంకీర్ణ ప్రభుత్వమైన తమ విధానాల్లో మార్పు రాలేదని స్పష్టంగా తెలుస్తోందని కుక్క తోక వంకరని మరోసారి మోడీ ప్రభుత్వం రుజువు చేస్తుందని ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం జనసేన ప్రభుత్వాలు రాష్ట్రంలో అదేవిధంగా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. కార్మికులకు నెలకు ఇవ్వవలసిన 26,000 కనీస వేతనం ఇవ్వడం లేదని గత పది సంవత్సరాల నుండి కనీస వేతనం ఏమాత్రం పెంచలేదని అనేక సందర్భాలలో కార్మిక సంఘాలు వామపక్ష పార్టీలు లబోదిబోమంటున్న కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు చెప్పిన స్కీం కార్మికులు అంగన్వాడీ ఆశ మధ్యాహ్న భోజన కార్మికులను కార్మికులుగా గుర్తించడం లేదని కార్మికులు ఎంతకాలం పనిచేసిన పర్మినెంట్ చేయకూడదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయని కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ట్రైనీ గౌరవేతనం లాంటి పేర్లతో కార్మికులను అత్యంత శ్రమదోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రోత్సహించే విధంగా 29 కార్మిక చట్టాలు నాలుగు లేబర్ కోళ్లను కేంద్రం అమూల్యకి తీసుకొచ్చేసి కార్మికుల కడుపు కొడుతుందని.. తీవ్రంగా ఖండించారు. డాక్టర్ స్వామినాథన్ సిఫార్సు ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు వ్యవసాయ కార్మికులకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని దుర్మార్గమైన నాలుగు లేబర్ కోళ్లను వెంటనే రద్దు చేయాలని రైతు పంట రుణమాఫీ చేయాలని విశాఖ స్టీల్ ప్రైవేటుకలను ఆపాలని.. అంగన్వాడి ఆశ మధ్యాహ్న భోజనం వెలుగు నేషనల్ హెల్త్ మిషన్ సమగ్ర శిక్ష ఉపాధి హామీ తదితర స్కీం వర్కర్లు ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం పెన్షన్ గ్రావిటీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులకు రోజుకు 600 రూపాయలు వేతనంతో 200 రోజులకు పెంచాలని.. ధరలను నియంత్రించి ఆహారం మందులు వ్యవసాయ ఉపకరణాలపై జిఎస్టి రద్దు చేయాలని పెట్రోల్ డీజిల్ వంటగ్యాసులపై ఎక్సైజ్ పనులు గణనీయంగా తగ్గించాలని డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లాలో వెలుగుల్లో ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు తీసుకువచ్చి మండిపల్లి రిజర్వాయర్ జరికోన పింఛా డ్యాములతో పాటు అన్ని చెరువులు నీటితో నింపి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలని రైల్వే కోడూరులో హార్టికల్చర్ హబ్బులు అభివృద్ధి చేయాలని అన్నమయ్య డ్యామును తురతుగతున్న పూర్తి చేయాలని ముదివేడు ప్రాజెక్టు భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని తక్షణమే కరువు మండలాలకు కరువు సాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, గాలివీడు వైస్ ఎంపీపీ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ నాయక్, ఏఐటీయూసీ సిఐటియు అంగన్వాడి జిల్లా కార్యదర్శిలు నాగేశ్వరి, భాగ్యలత,%ఎఎఎబ% జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిపిఐ నాయకులు సిద్దిగల శ్రీనివాసులు,వైఎస్ఆర్ సిపి నాయకులు ఫయాజ్ అహమ్మద్,రియాజర్ రెహమాన్, వామపక్ష మహిళా నాయకురాలు సుమిత్రమ్మ పాల్గొన్నారు

# అరాచక పాలనతో..అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచారు

**గాంధీజీ, అంబేద్కర్ లు కలలు కన్న గ్రామ సుపరిపాలన ఎక్కడ?...**

**తప్పును ప్రశ్నిస్తే కేసులా...జగన్ పైన నిరాధార ఆరోపణలతో పాలనను పక్కదారి పట్టిస్తున్న కూటమి ప్రభుత్వం**

**ఎన్నికల హామీలను అమలు చేయక అన్ని వర్గాల ప్రజలను మోసగిస్తున్న చంద్రబాబు నాయుడు..**


**రాయచోటిలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో జరిగినమీడియా సమావేశంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి.**



వైయస్సార్ పార్టీ కార్యాలయం అన్నమయ్య జిల్లా – జనసముద్రం దినపత్రిక నవంబర్, 26అరాచక పాలనతో రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడిచారని వైయస్సార్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో రాష్ట్రంలో సాగుతున్న అరాచక పాలనపై శ్రీకాంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులకు రాష్ట్ర ప్రభుత్వం తిలోదకాలు ఇవ్వడం మంచి సాంప్రదాయం కాదన్నారు. ఫలితంగా వ్యక్తి స్వేచ్ఛను హరింపచేస్తున్నారన్నారు. ప్రతి విషయాన్ని రాజకీయ కోణంలో ఆలోచించి వ్యక్తులను, కులాలతో విడదీస్తుండడం బాధాకరమన్నారు. ప్రభుత్వ వ్యతిరేఖ వార్తలను రాయకూడదని, ఎమర్జెన్సీ సమయంలో లేని విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ఏ ఒక్కరూ గొంతు విప్పినా పోలీసుల ద్వారా భయభ్రాంతులకు గురిచేయడం, వారిని వ్యక్తిగతంగా బెదిరించడం, చట్టంలోని లొసుగుల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా కేసులుపెట్టి వేధింపులకు గురిచేయడం తగదన్నారు. ఎవ్వరిపై కూడా అసభ్యకర పోస్టులు పెట్టకూడదని, ముఖ్యంగా మహిళలను కించపరిచే పోస్టులను తమ పార్టీ సమర్థించదన్నారు. ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తే కేసులా...ప్రభుత్వ విధానాలలో తప్పిదాలను ఎత్తి చూపితే కూడా కూటమి ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందన్నారు. ఇటీవల రాయచోటి పట్టణంలో కత్తిపోట్లకు గురై,ఆసుపత్రిలో చేరినా పోలీసులు ఏ సెక్షన్ నమోదు చేయకుండా పంచాయతీలు చేశారన్నారు. కత్తితో పొడిచి, పేగులు బయటకు వచ్చి హత్యాయత్నం జరిగితే 307 సెక్షన్ క్రింద కేసు నమోదు చేయకుండా 324 సెక్షన్ పెట్టడం ఏంటని ఆయన ప్రశ్నించారు.రాజ్యాంగ విధానాలను తుంగలో తొక్కుతున్నారు... కూటమి ప్రభుత్వం రాజ్యాంగ విధానాలను తుంగలో తొక్కుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించాలన్నారు. వ్యక్తులను, వ్యవస్థలను గౌరవించాలన్నారు. అధికారం ఏ ఒక్కరికీ శాశ్వితం కాదన్న విషయాన్ని గ్రహించాలన్నారు. విలువలతో కూడిన రాజకీయాలను ఈ ప్రభుత్వం చేయాలని కోరారు. విద్యుత్ యూనిట్ ను జగన్ రూ 2.49 కి కొనడం తప్పా?చంద్రబాబు యూనిట్ కు రూ4.50 కు కొంటే ఒప్పా? గతంలో జగన్ మోహన్ రెడ్డి విద్యుత్ యూనిట్ రూ 2.49 కు కొనడం తప్పా, చంద్రబాబు నాయుడు యూనిట్ రూ 4.50, రూ.6 కు కొంటే ఒప్పు ఎలా అవుతుందని శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నించారు. విద్యుత్ ఒప్పందాలపై కేంద్ర ప్రభుత్వ సంస్థ సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ)తో ఒప్పందం చేసుకుంటే ఆదానికి ఏమిటి సంబంధమన్నారు. లేని అంశాలను తీసుకువచ్చి జగన్ పైన బురదజల్లు తున్నారని ఆరోపించారు. విద్యుత్ ఒప్పందాలలో అవినీతి జరిగిందని చంద్రబాబు ప్రచారం చేయడం తగదన్నారు. జగన్ కన్నా తక్కువ రేటుకు విద్యుత్ ను కొనుగోలు చేస్తే తాము స్వాగతిస్తాం.. అభినందిస్తామన్నారు. మీరు అంతకన్నా తక్కువ ధరలకు విద్యుత్ కొనుగోలు చేయలేరని పరిస్థితులు తెలిసినా కూడా రాజకీయంగా చంద్రబాబు లబ్ది పొందాలని చూస్తున్నారన్నారు.ఉద్యోగులనూ మోసాగిస్తున్న ప్రభుత్వం... వైఎస్ఆర్ సిపి హయాంలో ప్రభుత్వ ఉద్యోగులకు మేలు జరగలేదని కూటమి నేతలు గగ్గోలుపెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ఆరు నెలలు అవుతున్నా ఇంతవరకు అమలు చేయకపోవడం ఏంటని ప్రశించారు. జగన్ సీఎం అయిన ఒక నెలకే 28 శాతం ఐ ఆర్ ఇచ్చారన్నారు. ఇప్పుడు ఆ ఊసే లేదన్నారు. డి ఎస్ సి పైన కాలయాపన చేస్తున్నారన్నారు. ఒకటో తేదీనే జీతాలు అందిస్తామని ప్రగల్భాలు పలికిన కూటమి ప్రభుత్వం ఐదారు తేదీలు వచ్చినా జీతాలు ఇవ్వడం లేదన్నారు. డిఏ లు లేవు, ఐ ఆర్ లు లేవన్నారు. ఏ ఒక్కరి భాగోగులను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.గాంధీజీ, అంబేద్కర్ లు కలలు కన్న గ్రామ సుపరిపాలన, ప్రజాస్వామ్యంల కోసం కృషి చేస్తున్నారా?గాంధీజీ, అంబేద్కర్ లు కలలు కన్న గ్రామ సుపరిపాలన, ప్రజా స్వామ్యం కోసం కృషి చేస్తున్నారా?అని ఆయన ప్రశ్నించారు. ప్రజల చెంతకే జగన్ గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకునివస్తే వాటిని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు. వాలంటీర్లకు రూ.10 వేలు ఇస్తామని చెప్పిన అధికార పార్టీ నేతలు ఆ వ్యవస్థే లేదని ఇప్పుడు చెప్పుచుండడం విడ్డూరంగా ఉందన్నారు. పని ఒత్తిడి, వేధింపులు తాళలేక ఆళ్ళగడ్డ జంబలదిన్నె కు చెందిన ఒక సచివాలయ ఉద్యోగి సచివాలయంలోనే ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఇందుకు ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.ఉద్యోగనియామకాలు లేవు..నిరుద్యోగ భృతి అందివ్వలేదు. .విద్యార్ధులకు ఫీజు రీయంబర్స్మెంట్ ఊసే లేదు...జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 1.35 లక్షల శాశ్విత ఉద్యోగాలను కల్పించిందన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో 60 వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టిందన్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతున్నా.. మీరు ఎన్ని ఉద్యోగ నియామకాలు చేపట్టారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. నిరుద్యోగులకు రూ 3 వేలు నిరుద్యోగ భృతి అందచేస్తామని చెప్పారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, ఇంటింటికీ ఒక వ్యాపార వేత్తను చేస్తామని కూటమి ప్రభుత్వ నేతలు ఆర్భాటంగా చెప్పారన్నారు. ప్రతి నిరుద్యోగికి ఇప్పటివరకు ఈ ప్రభుత్వం రూ 18 వేలు బాకీ పడిందన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలను కల్పించాలన్నారు. ఈ పాలనలో యువతకు ఉద్యోగ నియామకాలు లేవు.. నిరుద్యోగ భృతి అందివ్వలేదు.. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ ఊసే లేదని ఆయన ధ్వజమెత్తారు.రైతన్నలనూ దగా...రైతులకు ఏడాదికి రూ 20 వేలు ఇస్తామని చెప్పి ఈ రోజుటికీ అందివ్వక రైతన్నలనూ దగా చేస్తున్నారన్నారు. కరవు పరిస్థితులు అలుముకుంటున్నాయన్నారు. ఎందుకు రైతులకు పెట్టుబడి నిధులు ఇవ్వలేకపోతున్నారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.మహిళలకు వంచన..జగన్ హయాంలో మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేశారన్నారు. సున్నవడ్డీ, డ్వాక్రా రుణ మాఫీ, చేయూత తదితర ఎన్నో పథకాలను అందించి మహిళా సాధికారతకు కృషి చేశారన్నారు. ఆరు నెలలు అవుతున్నా మహిళలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టిపెట్టలేదన్నారు. అమ్మఒడి ఎక్కడా అని ఆయన ప్రశించారు. 18 నుంచి 59 ఏళ్ళు ఉన్న మహిళలకు నెలకు రూ1500 ఇస్తామని చెప్పి ఆరు మాసాలవుతున్నా ఇవ్వలేదని, ఆరు మాసాలకు ఒకొక్కరికి రూ 9 వేలు ఎప్పుడు ఇస్తారని ఆయన ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ 1500 వేస్తామని పోస్టాఫీసులలో ఖాతాలు తెరవాలని కొత్త డ్రామాలకు తెరలేపి, ప్రజలను రోడ్డుపైన నిలబెట్టారన్నారు. వైఎస్ఆర్ సిపి హయాంలో ప్రజలనూ ఏనాడూ రోడ్లపైన నిలబెట్టలేదన్నారు. కరోన సమయంలో జగన్ ప్రభుత్వం ప్రజలకు తోడుగా, అండగానిలిచిందన్నారు.ప్రతి కుటుంబానికి రూ 1 లక్షనుంచి రూ 1.50 లక్షల వరకు ప్రభుత్వం బాకీ...కూటమి ప్రభుత్వం ప్రతి కుటుంబానికి మేలు చేస్తామని హామీలు ఇచ్చి ఆరునెలలు అయినా ఇంతవరకు వాటి అమలుకు శ్రీకారం చుట్టడం లేదన్నారు. ప్రతి కుటుంబానికి రూ 1 లక్షనుంచి రూ 1.50 లక్షల వరకు ప్రభుత్వం బాకీ పడిందని,ప్రజలకు ఎప్పుడు బాకీలు తీరుస్తారని ఆయన డిమాండ్ చేశారు. జగన్ పైన అన్నీ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, అప్పుడు తిరుమల లడ్డూ, ఇప్పుడు విద్యుత్ ఒప్పందాలన్నారు. రాజ్యాంగ దినోత్సవం నాడు ఇవన్నీ మననం చేసుకోవాలన్నారు. ప్రజల్లో విశ్వాసం పెరిగేవిధంగా ప్రభుత్వం పాలన సాగించాలన్నారు. ప్రజలకు మంచి చేసే విష్యంలోజగన్ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఐ.టి, పోర్ట్ ల నిర్మాణం, మెడికల్ కళాశాలల నిర్మాణాలపై ఈ ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. రాజ్యాంగ విలువలు గురించి ఎప్పుడూ చెప్పే చంద్రబాబు నాయుడు ఆచరించి చూపెట్టాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, కౌన్సిలర్ గౌస్ ఖాన్,బిసి సెల్ విజయ భాస్కర్ లు పాల్గొన్నారు.

# చెరువులో నీరు లేకుంటే సాగునీటి కాలువ సిమెంట్ రోడ్డు అవుతుందా

**రెవిన్యూ రికార్డులకు వ్యతిరేకంగా సిమెంట్ రోడ్డు అనుమతి,డి.ఈ వారు**



రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ నవంబర్ 26 అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం రాళ్లచెరువు పల్లె పంచాయతీ గ్రామం పక్కనే ఉన్న రాళ్లచెరువు పల్లి చెరువు నీరు లేకపోతే వ్యవసాయ పంట పొలాలకు సాగునీటిని అందించే సాగునీటి కాలవ ఆయకట్ట భూముల తరి భూముల సాగునీటి కాలువను పూడ్చి సిమెంటు రోడ్డు వేస్తారా చెరువు కింద తాగు భూముల చెరువు నీటి హక్కు కలిగిన భూముల కాలవ సిమెంటు రోడ్డు వేయుటకు అవసరమైన సామగ్రిని తరలిస్తూ సిమెంట్ రోడ్డు ఏర్పాటుకు చూస్తున్న వైనం తెలియకపోలేదు ప్రభుత్వ ఆర్.ఎస్.ఆర్. రిజిస్టర్ లో చెరువు ఆయకట్ట షాగుముల తరి భూముల సాగునీటి కాలువను నమ్ముకొని బతుకుతున్న చెరువు కింద సాగు భూముల కేటాయింపు చెరువు ఆయకట్ట సాగునీటి కాలవ రక్షణ కవచం లాగా ప్రభుత్వ అధికారులు కాలవను రక్షించాలని చెరువు సాగునీటి కాలువ పారుదల భూముల బాధితులు ప్రభుత్వ అధికారులకు మరియు ప్రభుత్వ ప్రతినిధులకు పదే పదే తెలుపుతున్నారు

## తమ్మిరెడ్డిబిశివబిశంకర్బిరావుబిగారినిబికలిసిన.అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిరంజీవి యువత అధ్యక్షులు జనసేన రాయచోటి మండల అధ్యక్షులు జయరాం చిన్నారి



రాయచోటి – జనసముద్రం దినపత్రిక నవంబర్, 26 మంగళవారం తిరుపతి కి విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి%ూూ మీవీజు ఱజ% చైర్మన్ 'శ్రీ తమ్మిరెడ్డి శివ శంకర్ రావు' గారిని మర్యాదపూర్వకంగా కలిసిన "అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిరంజీవి యువత అధ్యక్షులు %ం% జనసేన రాయచోటి మండల అధ్యక్షులు జయరాం చిన్నారివారిని శాలువాతో సత్కరించి మెక్క ను అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన జయరాం చిన్నారి .శ్రీ శివ శంకర్ రావు సంతోషం వ్యక్తం చేసి జయరాం చిన్నారి గారికి కృతజ్ఞతలు తెలిపారు.శ్రీ శివ శంకర్ రావు గారు మాట్లాడుతూ,రాయచోటి నియోజకవర్గంలో జనసేన నాయకులు, జనసేన కార్యకర్తలు, అభిమానులు కలసి పార్టీని మరింత ముందుకు తీసుకొని వెళ్ళాలి అని పిలుపు నిచ్చారుఇరువురు రాయచోటి నియోజకవర్గం పలు అంశాల మీద చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు రామశ్రీనివాస్,జనసైనికులు ,వీరమహిళలు పాల్గొన్నారు.



## భారతదేశ రాజ్యాంగం సృష్టించబడి 75 సంవత్సరాల అయిన సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు

జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

స్థానిక దొనకొండ మండలంలోని అడ్డరోడ్లో గల అంబేద్కర్ విగ్రహానికి మన భారత రాజ్యాంగం సృష్టించి 75సంవత్స రాలు ఆయన సందర్భంగా సర్పంచి కొంగలేటి గ్రేస్ రత్నకుమారి దేవానంద్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించబడినది గ్రామసభనందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహమునకు గౌరవ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా దొనకొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీదేవి. మండల రెవెన్యూ ఉప తాసిల్దార్ నాగార్జున రెడ్డి. మండల విస్తరణ అధికారి షఫీ. వెలుగు ఏపిఎం. వెంకటేశ్వర్లు మరియు గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు బిసి బాలుర వాసవి గృహం వార్డెన్ సురేష్ దొనకొండ మండలంలోని ఉన్నటువంటి సచివాలయం 1 2 సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు. రాము నాయక్. కృష్ణమూర్తి. పాత్రికే మిత్రులు ఆశ వర్కర్లు అంగన్వాడి వర్కర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది



## కవులకు తెలుగు వెలుగు ఆత్మీయ సత్కారాలు

జన సముద్రం న్యూస్,26 నవంబర్, అనంతపురం.

లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల అనంతపురములో జరిగిన కవితోత్సవానికి విజయవాడ నుండి విచ్చేసిన జాతీయ విశిష్ట సేవ రత్న అవార్డు గ్రహీత డాక్టర్ హనీఫ్ చంద్ర గారికి,పొన్నూరు కు చెందిన ప్రముఖ కవి గాయకుడు షేక్ రహీం సాహెబ్ గారికి స్థానిక తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సాదరంగా ఆహ్వానించి ,అభినందిస్తూ ఆత్మీయ సత్కారం చేశారు ..ఈ సందర్భంగా తెలుగు వెలుగు అధ్యక్షులు టివి రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ హనీ చంద్ర గారు అనేక సాహిత్య ప్రక్రియలలో తెలుగు సాహిత్యానికి ఎనలేని కృషి చేస్తున్నారని అలాగే ఏపీఎస్ఆర్టీసీలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తూనే నిరంతరం సామాజిక పరిస్థితులను విశ్లేషిస్తూ తన కలంతో కవితలు , పాటలు వ్రాస్తూ, తన గళంతో అనేక పాటలు పాడి సామాజిక చైతన్యం కల్పిస్తూ, అనేక ఉత్తమ అవార్డులు సొంతం చేసుకుంటున్నారని వారి సేవలను కొనియాడారు.



## దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో జరిగిన " 78వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం" కార్యక్రమం

జనసముద్రం న్యూస్, నవంబర్ 26.పల్నాడు జిల్లా, దుర్గి మండలం ధర్మవరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో 78వ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించడం జరిగింది. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 2సంవత్సరాల11నెలల 18రోజులు రాజ్యాంగం వ్రాయుటకు సమయం పట్టిందని, ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అని, ప్రపంచ దేశాలైన అమెరికా, ఇంగ్లాండ్, కెనడా, ఆస్ట్రేలియా, యునైటెడ్ కింగ్ డం యొక్క రాజ్యాంగం లను పరిశీలించి, పౌర విధులు, ప్రాథమిక హక్కులు, ప్రభుత్వ పాత్ర, ఎలక్షన్ పాత్ర, మొదలైన ముఖ్యమైన విషయాలను ఇందు పొందుపరిచారని,1949 నవంబర్ 26వ తేదీన భారతప్రభుత్వం రాజ్యాంగంను ఆమోదించింది. భారతదేశం లోని అన్ని వర్గాల పౌరులందరికీ, రాజ్యాంగం లోని సర్వహక్కులను కల్పించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. ఈయన కొందరి వాడు, కాదని అందరివాడని దళితబహుజనఫ్రంట్ పల్నాడు జిల్లా జనరల్ సెక్రటరీ వడ్డె. మధుసూదనరావు, పల్నాడు జిల్లా మహిళా కన్వీనర్ తిప్పాబత్తుల రాణి కొనియాడారు. ఈ కార్యక్రమం లో వి.వెంకట కృష్ణమ్మ, కూడల రాములమ్మ , కె.వెంకటలక్ష్మి , కూడల కోటమ్మ ,ఆరె విజయరాజు, పగిడిపల్లి సుశీల పాల్గొన్నారు.

# ప్రజల గుండె చప్పుడు రాజ్యాంగం

**భారతదేశ ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలకు దిక్సూచి భారత రాజ్యాంగం**

**రాయచోటి వైఎస్ఆర్ సిపి కార్యాలయం లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు**

**డా బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి.. రాజ్యాంగ నిర్మాతలకు వందనాలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**



రాయచోటి పార్టీ కార్యాలయం – జనసముద్రం దినపత్రిక నవంబర్ 26 భారతదేశ ప్రజల గుండె చప్పుడు రాజ్యాంగమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.భారతరాజ్యాంగానికి 75 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా మంగళవారం రాయచోటి పట్టణంలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారత రాజ్యాంగ పితామహుడు డా బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి శ్రీకాంత్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ నిర్మాతలకు వందనాలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి బలం భారత రాజ్యాంగమన్నారు. ప్రతి వ్యక్తికి న్యాయం, సమాన హక్కులు నిర్ధారించడం రాజ్యాంగం వల్లే సాధ్యమవుతోందన్నారు. జాతీయ ఐక్యత, సమగ్రతకు ఇదే శక్తిమంతమైన మంత్రమన్నారు. ప్రాథమిక బాధ్యతల్ని ప్రతి ఒక్కరమూ నిర్వర్తిద్దామన్నారు. దేశంలో ప్రతీ పౌరుడికి సమాన హక్కులు కల్పించి, అందరికీ స్వేచ్ఛను అందించిన రాజ్యాంగ నిర్మాతలను ప్రతి ఒక్కరూ స్మరించుకుని వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, గాలివీడు వైస్ ఎంపిపి మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, కౌన్సిలర్లు కొలిమి చాన్ బాష, గౌస్ ఖాన్, సుగవాసి ఈశ్వర ప్రసాద్,నాయకులు జాకీర్, ఫయాజ్ అహమ్మద్, సుగవాసి శ్యామ్,రియాజ్, జానం రవీంద్ర యాదవ్, రియాజుర్ రెహమాన్, బిసి సెల్ విజయ భాస్కర్, నవాజ్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి,నవరంగ్ నిస్సార్, ఖలీల్, కో ఆప్షన్ హజరత్ ఖాదర్ వలీ, యువజన విభాగం అధ్యక్షుడు కొత్తపల్లె ఇంతియాజ్,నాగేంద్ర, పూలుకుంట జనార్దన్ రెడ్డి, గువ్వల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరకు చట్టబద్ధత కల్పించాలి

**జనసముద్రంన్యూస్, నవంబర్ 26, పల్నాడు జిల్లా, నరసరావుపేట.**






జాతీయ రైతు సంఘాలు కార్మిక సంఘాల సమన్వయ సమితి పిలుపుమేరకు పల్నాడు జిల్లా నరసరావుపేట లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా చేపట్టిన ర్యాలీలు ధర్నాలు మంగళవారం నాడు పల్నాడు జిల్లా నరసరావుపేట లోని గాంధీ పార్క్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరి భారీ ధర్నా నిర్వహించారు. అంతకుముందు గాంధీ పార్క్ వద్ద పల్నాడు జిల్లా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము అధ్యక్షత వహించి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి సంకీర్ణ ప్రభుత్వం పెట్టుబడిదారీ ఆర్థిక విధానాలు అవలంబిస్తూ ప్రజా వ్యతిరేక రైతు కార్మిక వ్యతిరేక విధానాలు అమలుపరుస్తూ మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి వ్యవసాయాన్ని కార్పొరేట్ రంగాలకు అప్పజెప్పడం కోసం చేసిన ఈ దుస్సాహాన్ని రైతాంగం పసిగట్టి రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకునే దాకా సంవత్సరం పైబడి చారిత్రక పోరాటం చేశారని వందలాది మంది ప్రాణత్యాగాలతో బిజెపి మూడు చట్టాలను ఉపసంహరించుకుని రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని వ్రాతపూర్వకంగా హామీ ఇచ్చి మాట తప్పిన బిజెపి పెద్దలు నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియ చెప్పి దేశవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాలపై రైతు కార్మిక వర్గాన్ని పోరాటానికి సంసిద్ధం చేయడం కోసం ఈ ధర్నా ర్యాలీలను నిర్వహించడం జరుగుతోందని ఆయన అన్నారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఎకరానికి 20వేల రూపాయలు పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పి ఇంతవరకు ఎలాంటి సాయాన్ని అందించని కారణంగా రాష్ట ప్రభుత్వం వెంటనే రాష్ట్రంలో రైతులకు ఎకరానికి 20వేల పెట్టుబడి సాయాన్ని వెంటనే అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా వాసుల దశాబ్దాల కల అయినటువంటి వరికె పూడిశెల ప్రాజెక్టు పనులను వెంటనే ప్రారంభించి ప్రాజెక్టును పూర్తి చేసి రెండు జిల్లాలు నాలుగు మండలాల ప్రజలకు త్రాగునీరు సాగునీరు అందించాలని, అలాగే కృష్ణా గోదావరి పెన్నా అనుసంధాన ప్రాజెక్టును పూర్తి చేయుట ద్వారా మూడు జిల్లాలకు పది లక్షల ఎకరాల సాగునీరు త్రాగునీరు అందించే అవకాశం ఉన్న ఈ ప్రాజెక్టును వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని, నాగార్జునసాగర్ కుడికాలువ మరమ్మత్తు పనులను వెంటనే పూర్తిచేసి లక్షలాది ఎకరాలు కాలువ చివరి భూములకు నిరందించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే నాణ్యమైన విత్తనాలను ఎరువులను, పురుగుమందులను ప్రభుత్వ సబ్సిడీపై ఆర్ బి కే కేంద్రాల ద్వారా వెంటనే రైతులకు అందించాలని అన్నారు. రైతులు పండించిన అన్ని పంటలను రైతు భరోసా కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, రైతులకు కావాల్సిన వ్యవసాయ పనిముట్లను, ట్రాక్టర్లు, గొర్రు శెట్లను, ఇరిగేషన్ పైపులను, స్పిన్నర్లను 90 శాతం సబ్సిడీకి అందించి రైతులను డ్రిప్ ఇరిగేషన్ సేద్యానికి ప్రోత్సాహం కల్పించాలని ఆయన కోరారు. ఏఐటియుసి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ... కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశవ్యాప్తంగా కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తుందని కార్మికుల చట్టాలను నాలుగు కోడ్లు గా విభజించి కార్మికులు సమ్మె చేసుకునే హక్కును కోల్పోయే విధంగా చేసిందని రైతాంగం కార్మిక వర్గం యావత్తు దుర్మార్గ మోసపూరిత మతోన్మాద విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం పై పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేకపోతుల శ్రీనివాసరెడ్డి, ఏఐటియుసి జిల్లా నాయకులు బూదాల శ్రీనివాసరావు, నరసరావుపేట రైతు సంఘం నాయకులు సిహెచ్. సత్యనారాయణ రాజు, రోడ్డ అంజిరెడ్డి, శ్రీనివాస రెడ్డి, కొండలు, కంతేటి పెద్దబ్బాయి తదితర రైతు నాయకులు పాల్గొన్నారు.



## గంజాయి బ్యాచ్ ఆస్తులు సీజ్.. హోం మంత్రి వార్నింగ్

AP:గంజాయి, బ్లేడ్ బ్యాచ్ నిర్మూలనకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని హోంశాఖ మంత్రి అనిత వెల్లడించారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఆమె మాట్లాడుతూ.. ఏజెన్సీల్లో పండే గంజాయి స్కూల్ బ్యాగుల్లోకి వచ్చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి బ్యాచ్ వారి ఆస్తులు, ఐడెంటిటీలు సీజ్ చేస్తామని హోంమంత్రి హెచ్చరించారు. రాజమండ్రి, విజయవాడ దగ్గర ఎక్కువగా బ్లేడ్ బ్యాచ్లను గుర్తించినట్లు ఆమె చెప్పారు.




## భారతరాజ్యాంగ పీఠిక లక్ష్యంగా రాజ్యాంగం అమలు జరగాలి

జన సముద్రం న్యూస్,26 నవంబర్,అనంతపురం.

దేశ ప్రజలందరికీ సమన్యాయం ,స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్యం అమలు జరగాలంటే రాజ్యాంగ పీఠిక లక్ష్యంగా ప్రజలందరూ ప్రతిజ్ఞ చేయాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కే అల్తాఫ్ పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా స్థానిక డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆయనకు నివాళులర్పిస్తూ, రాజ్యాంగ పీఠికను చదివి, ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సాంబశివుడు, జిల్లా నాయకులు సుబ్బరాయుడు, కే.ఎల్.యన్ ప్రసాదు,రామకృష్ణా, రాయదుర్గం మండల అధ్యక్షులు నాని మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించబడి నేడు వజ్రోత్సవాలు జరుపుకుంటున్న అందుకు ప్రతి పౌరుడు గర్వపడాలి.ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం పట్ల సంపూర్ణంగా అవగాహన లేకపోవడం వలన చట్టాలు కూడా ఉన్నవారికి చుట్టాలు అవుతున్నాయని విమర్శలు కూడా ఉన్నాయి .కావున ప్రభుత్వము స్వచ్ఛంద సంస్థల సహకారంతో రాజ్యాంగము, చట్టాలు ,హక్కులు, బాధ్యతల పట్ల విద్యార్థుల్లోనూ ప్రజల్లోనూ అవగాహన కల్పిం చాలని కోరుచు న్నాము.ఈ కార్యక్రమంలో బాబావలి, మల్లేసు, బాబు ప్రసాద్, తిరుపాలు ,బాలయ్య,పరమేశ్వరరావు,గుడిపాటి సూర్యం, విజయభాస్కర్ రెడ్డి, చీమలపెంట జార్జ్, బసయ్య, తదితరులు పాల్గొన్నారు.



## షరీఫ్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నాగిరెడ్డి ట్రస్ట్ చెర్మెన్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 26 లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిలేవుల గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త షరీఫ్ తండ్రిగారు జలీల్ షాబ్ ఇటీవల మృతి చెందారు. ఈరోజు షరీఫ్ కుటుంబాన్ని మంత్రి మండిపల్లి మరియు ఆయన సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి షరీఫ్ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది వారి కుటుంబ సభ్యులకు మేము మీకు అండగా ఉంటామని ధైర్యాన్ని చెప్పారు మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ కూడా పరామర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబుల్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ కార్యదర్శి షఫీనాయక్,, కావలి ఆంజనేయులు ఆరిఫ్, మసూద్ ధన, గంట వెంకటకృష్ణ, వట్టికాల రమణ మల్లి, అహ్మద్, రిజ్వాన్ , అన్వర్ ముక్తార్ అహ్మద్,,షరీఫ్ కుటుంబ సభ్యులతో పాటు, మండిపల్లి అభిమానులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



## మృతుని కుటుంబానికి తగుల కొండలు యాదవ్ 3000 ఆర్థిక సాయం

వెల్దండ,నవంబర్,27(జనసముద్రం న్యూస్) మండల పరిధిలోని పోతపల్లి గ్రామానికి చెందిన తుమ్మలపల్లి గెలవయ్య మరణించారని తెలుసుకున్న వెల్దండ బి ఆర్ ఎస్ యువ నాయకులు తగుల కొండలు యాదవ్ గేలివయ్య ఇంటికి వెళ్లి నివాళులర్పించారు మృతుని కుటుంబానికి మూడువేల రూపాయలని ఆర్థిక సాయం అందించి గెలవయ్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు, కార్యక్రమంలో ఉడుత బాలస్వామి, శివ కుమార్,ఆంజనేయులు అనుముల శివ,జెనిగిల్ల మహేష్, శరత్ పాల్గొన్నారు

# రంగారెడ్డి జిల్లాలో రాక్షస గుళ్ళు .. రక్షాస గుళ్ళలో నిక్షిప్తమైన బృహత్ శిలా నాగరికత

క్రీస్తుకు పూర్వం 500 ఏళ్ల నాటి అతి ప్రాచీన బృహత్ శిలా యుగపు సమాధులు, ద్రావిడ నాగరికతకు చెందిన ప్రజల సమాధులు రంగారెడ్డి జిల్లాతో పాటు తెలంగాణ లోని అన్ని జిల్లాల్లో ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా లోని తక్కళ్లపల్లి, కొత్తపల్లి, గూడూర్, శాయిరెడ్డి గూడ గచ్చిబౌలి లో బయట పడ్డ ద్రావిడ నాగరికతకు చెందిన సమాధులను కైరన్లు లేక రాక్షసగుళు ల్రక్కిసలు అని పిలుస్తారు. ఈ పదాలకు పెద్ద రాళ్లు అని అర్థం. ఇటువంటి సమాధులు దక్షిణాపథమంతా ఉన్నట్లు తెలుస్తుంది. రాక్షసగుళ్ల సిస్తులు డాల్మెన్ల గురించి శాస్త్రజ్ఞుల పరిశోధనల్లో అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి. రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని రాక్షస గుళ్ళ గురించి గ్రామీణ పునర్నిర్మాణ సంస్థ ప్రొఫెసర్. ఎం. ఎ. విండి నేతృత్వంలోని బృందం పరిశోధనలు చేసింది. గచ్చిబౌలిలోని కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆవరణలో ఉన్న ఆదిమ మానవుల సమాధుల తవ్వకాలను ప్రొఫెసర్. కె.పి. రావు నిర్వహించారు. ఖమ్మం జిల్లా జానంపేట లోని సమాధులను గతంలో అమెరికాకు చెందిన ప్రొఫెసర్ థామస్ లేవీ అద్వర్యంలోని బృందం పరిశీలించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తుంది. తెలుగు, తమిళ, కన్నడ జాతుల ప్రజలు ద్రావిడ ప్రజలు ఈ మూడు భాషలు ఒకే ద్రావిడ కుటుంబం నుంచి ఆవిర్భ వించాయి. తెనుగు ప్రజల . ఆదిమ నివాసస్థలం తెలంగాణ తెనుగు క్రమంగా తెలుగుగా మారింది. అందు నుండే తెలగాలు, తెలంగాణ, తెలంగాణ్యులు (బ్రాహ్మణుల్లో ఒకశాఖ) తెలిగిరి, త్రిలింగ దేశం మొదలైన పేర్లు" ఏర్పడ్డాయి. బర్మా (మయన్మార్) లోని తైవాంగ్ ప్రజలు ప్రాచీన తెలుగు జాతికి చెందినవారని " ఆంధ్రుల సంక్షిప్త చరిత్ర ద్వారా తెలుస్తుంది . ఈ అతి ప్రాచీన నాగరికతకు చెందిన సమాధులు ఊరుకొండ, డోర్నకల్లు, బేగంపేట, మౌలాలి , గుండాల , అమ్రాబాద్, మన్ననూర్. ఏలేశ్వరం లో కూడా బయల్పడనట్లు చరిత్ర వల్ల తెలుస్తుంది. తెలంగాణలో 12 రకాల రాక్షసగుళ్లు ఉన్నాయి. ద్రావిడ భాషలు మాట్లాడే ప్రాంతాల్లో ఇవి విస్తారంగా ఉన్నందున వీటిని మధ్యధార జాతుల వారు నిర్మించి ఉంటారని ఆంధ్రుల చరిత్ర చెబుతోంది. భూమిలో కట్టిన గృహంలో శవాన్ని ఉంచి ఆవ్యక్తి పరలోక యాత్ర సుఖంగా జరగడానికి కొంత ధాన్యం, మట్టి పాత్ర మంచినీరు. కొన్ని నాణాలు, ఆవ్యక్తివాడిన పనిముట్లు ఆయుధాలు, ఆభరనాలు వేసి సమాధి నిర్మించే వారని చరిత్ర చెబుతోంది. ఈ రాక్షసగూళ్ళలో బయల్పడిన కుండుల పై గల చిహ్నాలు హరప్పా, మొహంజోదారో శిథిలాల్లో దొరికిన చిహ్నాలను పోలి ఉన్నాయని చెబుతున్నారు. సమాధులపై ఉన్న బండలకు రంధ్రము ఏర్పాటు చేయుట వల్ల ఆ రంధ్రం నుండి ప్రేతాత్మ సమాధి నుండి బయటకు వెళ్ళి సంచారం చేసి తిరిగి రాతి పలక కు ఏర్పరిచిన రంధ్రం నుండి సమాధికి చేరుకుంటుందని ఆనాటి ప్రజలు విశ్వసించే వారట! వివిధ రకాల బృహత్



శిలాయుగపు సమాధుల నిర్మాణ పద్ధతులు ఆనాటి ప్రజలకు మృతజీవితంపై ఉన్న విశ్వాసం పితృదేవతారాధన గురించి తెలుస్తుంది. శాస్త్రీయంగా పరిశీలిస్తే వీరికి గణిత , ఖగోళ, జ్యోతిష్య శాస్త్రాలలో పరిజ్ఞానం ఉందని తెలుస్తుంది. సాధారణంగా శవం తలభాగం దక్షిణం వైపు ఉంచడం కనిపిస్తుంది.ఆంధ్రులు దక్షిణ దేశానికి రాకముందే ద్రావిడ కుటుంబానికి చెందిన తెలుగు ప్రజలు తెలంగాణ ప్రాంతంలో నివసిస్తుండే వారిని వారి నాగరికత వల్ల వ్యవసాయం, ఇనుప పనిముట్లు కలిగి ఉండేవారని స్పష్ట మవుతుంది. నాటి సమాధులను బట్టి ఈ ప్రాంతం. లో ద్రావిడులు స్థిరనివాసం ఏర్పరచుకొన్నట్లు అర్థ మవుతుంది. రక్కిసల్లో అభరణాలు నిధులు ఉంటాయని కొందరు సమాధులను తవ్వి అందులో ఉన్న కుండలు 'పనిముట్లు, . ఆయుదాలు వగైరా సామాగ్రిని పడగొట్టి పడేశారు. రియల్ ఎస్టేట్ రాకతో యాచారం మండలంలోని రాక్షసగుళ్లను తవ్వి వేసి చదును చేసి వెంచర్లుగా చేశారు. ఇటువంటి సమాధులను కట్టుకునే కళను మనకు అప్పటి యూరోపియన్లు సేర్పారని ముక్యంగా దక్షిణ భారతంలోనే ఈ రాకాసి గుళ్లను నిర్మించే సంప్రదాయం యూరోప్ నుంచి వచ్చిందని మన ఇతిహాస పరిశోధకులు చెబుతుంటారు. పూర్వకాలంలో యూరోపియ్లకు, దక్షినా భారతానికి (ద్రావిడులకు) సంబంధాలున్నాయని రాక్షస గుళ్లవల్ల అర్థమవుతుంది. నల్గొండ జిల్లా పానగల్ మ్యూజియంలో ఆదిమానవుల సమాధుల నుండి తవ్వి తీసిన చిత్రాలు పనిముట్లు, పూసలు శవపేటికల చిత్రాలు భద్రపరిచారు. కట్టెకొమ్ముల జగన్ రెడ్డి స్వతంత్ర జర్నలిస్ట్

# దీక్షా దివస్ తో కాంగ్రెస్‌ను దిమ్మ తిరగాలి

## హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

(కరీంనగర్ జనసముద్రం నవంబర్ 26) తెలంగాణలో ఉద్యమాలకు కరీంనగర్ ఊపిరి పోస్తుందని మరోసారి నిరూపించాల్సిన సమయం ఆసన్నమైందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 29న కరీంనగర్ జిల్లాలో జరగనున్న దీక్షా 20 వేల సంఖ్యలో ప్రజలు ,నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.మంగళవారం కరీంనగర్‌లో జరిగిన దీక్షా దివస్ సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కరీంనగర్‌కి రానున్న సందర్భంగా ఘన స్వాగతం పలకాలని పాడి కౌశిక్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై పోరాటం చేయడం అత్యవసరమని ఆయన అన్నారు. తెలంగాణకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని విమర్శించారు.దీక్షా దివస్ కార్యక్రమం కరీంనగర్‌కి ప్రత్యేక గౌరవాన్ని తీసుకువస్తాయని, తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ తీరును ప్రశ్నించడంలో బీఆర్ఎస్ ముందంజలో ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలి డిప్యూటీ చెర్మన్ బండ ప్రకాశ్, మాజీ మంత్రి గంగుల కమలాకర్, జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణరావు, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, రవిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ జడ్పీ చైర్పర్సన్ కనుమల్ల విజయ, బండ శ్రీనివాస్ హుజురాబాద్ నాయకులూ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను సవరించాలని ఐ ఎన్ టి యు సి ధర్నా

**- విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలి**

**- ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి**

**- ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి చింతకాయల రాము**

( జనసముద్రం న్యూస్ నవంబర్ 27 నియోజకవర్గ ఆర్సి అలవాల రవికుమార్)

హుజూర్ నగర్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక బడ్జెట్ను సవరించాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్ర%శీ% లో ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యారగాని నాగన్న గౌడ్ ఆదేశాల మేరకు ఐ ఎన్ టీ యూ సి సూర్యాపేట జిల్లా కార్యదర్శి చింతకాయల రాము ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశంలోని అత్యధిక ధనవంతుల ఆదాయంపై సంపద టాక్స్ ను పెంచి, విద్యా, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలకు కేటాయించాలన్నారు. అడ్డగోలుగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను,విద్యుత్ సవరణ బిల్లు-2022ను రద్దు చేయాలన్నారు. 73 షెడ్యూల్డ్ పరిశ్రమల జీవోలను సవరించి పెరుగుతున్న నిత్యవసరాల వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని నిలుపుదల చేయాలని, సింగరేణి కి నేరుగా గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కార్మికులకు కనీస వేతనంగా రూ 26 వేలను, రూ. 10 వేల



రూపాయల పెన్షన్ ను అందించాలన్నారు. కాంట్రాక్టు విధానం రద్దుచేసి, ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి,ఐ ఎన్ టి యు సి సీనియర్ నాయకులు యరగాని గురవయ్య గౌడ్, మేకల నాగేశ్వర రావు, ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి, మలిదశ ఉద్యమకారుడు యడ్ల విజయ్,మద్ద%శీ% నాగేందర్, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కందుల వెంకటేశ్వర్లు,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు భూపతి శ్రీను, హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగేందర్, ఐతగాని వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక ప్రజా వ్యతిరేకి మోడీ కి పాలించే హక్కు లేదు.కార్మిక లేబర్ కోడ్ లను రద్దు చేయాలిర్యాలీ

## రావుల వెంకయ్య అఖిల భారత ప్రధాన కార్యదర్శి ,రైతు సంఘం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:ః కార్మిక సంఘాల ఐక్య వేదిక , సంయుక్త కిసాన్ మోర్చా (SKM) ర్యాలీ , సభలో వక్తల డిమాండ్ కార్మిక ప్రజా వ్యతిరేకి మోడీకి పరిపాలించే హక్కు లేదని, మోడీ వెంటనే గద్దె దిగాలనీ అఖిల భారత రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య డిమాండ్ చేశారు.మంగళవారం రోజునమోడీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ మరియు సంయుక్త కిషన్ మోర్చా (జాతీయ కమిటీలు ఇచ్చిన పిలుపు మేరకు భువనగిరి రైల్వే స్టేషన్ నుండి ప్రిన్స్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి సభ నిర్వహించడం జరిగింది. ప్రిన్స్ చౌరస్తా వద్ద సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అధ్యక్షతన సభ జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన రైతు సంఘం అల్ ఇండియా ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య హాజరై మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి రైతులకు నష్టం చేసే చట్టాలను తీసుకువచ్చిన చరిత్ర మోడీదని గుర్తుచేశారు.కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాడి మోడీ మెడలు వంచిన చరిత్ర ప్రజా పోరాటానికి ఉన్నదని గుర్తుచేశారు..పార్లమెంట్ సాక్షిగా రైతు చట్టాలను రద్దు చేస్తానని చెప్పిన మోడీ నేటికి వాటిని రద్దు చేయలేదని దేశ ప్రజలను నమ్మించి గొంతు కోసాడని విమర్శించారు.పోరాడి కార్మిక వర్గ సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నూతన లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని పలితంగా కార్మికుల 8 గంటల పని 12 గంటలకు పెరిగే ప్రమాదం ఉన్నదని లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను ప్రజలకు నష్టం చేసే నిత్యావసర ధరలు పెంచుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని విమర్శించారు.మోడీ కి ప్రజలను పాలించే హక్కు లేదని తక్షణమే గద్దె దిగాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్ టీయూసి జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, సిఐటీయూ జిల్లా




ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం, రైతు సంఘ%శీ% జిల్లా ప్రధాన కార్యదర్శులు మాటూరు బాలరాజ్ గౌడ్ , కొల్లూరి రాజయ్య, టిఆర్ఎస్వి కెవి జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవ రెడ్డి ,బిసి సాధన సమితి జిల్లా కార్యదర్శి ఎశాల అశోక్ ,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, ఐ ఫ్ టి యు జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు , రైతు సంఘం రాష్ట్ర నాయకులు మంగ నర్సింహులు,కోమటిరెడ్డి చంద్రా రెడ్డి ,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గౌరిగె సోములు,మాయ కృష్ణ, బోడ భాగ్య, గడ్డం ఈశ్వర్ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాలు , ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, ఐఎన్ టీయుసి జిల్లా నాయకులు కోళ్ల కృష్ణ, ప్రజ్ఞా నాయక్ ,ప్రజా సంఘాల నాయకులు దయ్యాల నరసింహ , ,పుప్పాల గణేష్ ,పోతరాజ్ జహంగీర్ ,పల్లర్ల అంజయ్య ,దాసరి లక్ష్మయ్య ,చిరబోయిన రాజయ్య ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్ ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఇక్కిరిసహదేవ్, పంజాల మురళి వంగాలనరసింహారెడ్డి, చిరబోయిన కొమురయ్య పాల్గొన్నారు.

# కాశిరెడ్డి నారాయణరెడ్డి అడుగుజాడలలో కేశమల్ల కృష్ణ

వెల్దండ,నవంబర్,27(జనసముద్రం న్యూస్)



మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన దళిత నాయకుడు కేశమల్ల కృష్ణకు మార్కెట్ డైరెక్టర్ పదవి దక్కడంతో గ్రామ ప్రజలతోపాటు చిన్న వయసులో డైరెక్టర్ పదవి వరించిన కృష్ణకు పలువురు నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు,కాశిరెడ్డి నారాయణరెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ పదవులు లేకున్నా పనులు చేసి పెడుతూ ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకుంటూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తారని గ్రామ ప్రజలు అంటున్నారు,అలాగే కృష్ణ మాట్లాడుతూ నాకు రాజకీయ గుర్తింపు కాశిరెడ్డి నారాయణరెడ్డి తోనే మొదలైందని స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు నుండి నేటి వరకు ఇకముందు కూడా ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి కోసమే పనిచేస్తానని కృష్ణ చెప్పారు



# మున్సిపల్ స్ట్రీట్ లేట్ కరెంట్ చౌర్యం చేసిన వారిపై కేసు నమోదు చేయాలి.

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 26)

అంబెడ్కర్ స్టేడియంలో డివైఎస్ వో అవినీతి అక్రమాలు, అర్చరి కోచింగ్ కోసం కరెంట్ చౌర్యం పై జిల్లా కలెక్టర్ మరియు నగరపాలక సంస్థ కమీషనర్ కి అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి బండారి శేఖర్ పిర్యాదు చేయడంతో మంగళవారం రోజు కరెంట్ చౌర్యం పై డిఈ వెంకటేశ్వర్లు, ఏఈ గఫర్ ఇద్దరు అధికారులు అంబేద్కర్ స్టేడియంలో ఎంక్వారీకి రావడం జరిగింది. విధ్యుత్ చౌర్యం జరిగినట్లు గుర్తించారు. ఇద్దరు అధికారులు ఎంక్వారీకి వచ్చేసరికే నిన్ననే డివైఎస్ వో స్ట్రీట్ లేట్ స్థంబానికి ఉన్న వైర్ ను తొలగించినట్లు గుర్తించి ఇండోర్ స్టేడియం కిటికలల్లో పెట్టడం సిగ్గు చెటని బండారి శేఖర్ విమర్శించారు. మున్సిపల్ స్ట్రీట్ లేట్ కరెంట్ చౌర్యం చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ విచారణ చేసిన వాధికారులు డి ఈ వెంకటేశ్వర్లు, ఏ ఈ తో పాటు పిర్యాదు చేసిన జిల్లా కార్యదర్శి బండారి శేఖర్ పాల్గొన్నారు.



# ప్రజా పాలన విజయోత్సవాలు మన ఊరిలో పనుల జాతర కార్యక్రమం

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ నవంబర్26:ప్రజా పాలన విజయోత్సవాలు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం డి ఆర్ డి ఏ హన్మకొండ మన ఊరిలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా కోతులనడుమ గ్రామంలో పల్లెబోయిన రవి పొలం వద్ద పశువుల పాకకు మార్కింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అధికారి సారంగపాణి ఫీల్డ్ అసిస్టెంట్ ఎదురుగట్ల రాజేష్ ఎర్రోళ్ల చైతన్య,ఎర్రోళ్ల సురేష్,గ్రామ శాఖ నాయకులు శ్రీపతి మొగిలి,ఎర్రోళ్ల రాజేష్,మాజీ సర్పంచి బోయినపల్లి బాపురావు,మాజీ వార్డ్ సభ్యులు సంపత్ ఎండి అంకుష్ తదితరులు పాల్గొన్నారు




# బీసీ కమిషన్ కు వినతి పత్రం అందించిన శ్రీనివాస్ యాదవ్

వెల్దండ,నవంబర్,27(జనసముద్రం న్యూస్)

బీసీలు సామాజిక ఆర్థిక విద్యాపారంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార మార్గం కొరకు బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ తెలంగాణ బీసీ కమిషన్ కు వినతి పత్రం సమర్పించారు, అనంతరం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థలలో జనాభా లెక్క అనుకూలంగా 23 శాతం నుంచి 50 శాతానికి పెంచాలి అలాగే రాష్ట్ర సంవత్సరిక బడ్జెట్లో 50% బీసీలకు అలట్ చేయాలి మరియు బీసీలకు చట్టసభలలో పార్లమెంట్, శాసనసభలో జనాభా అనుకూలంగా రిజర్వేషన్లు పెంచాలి ప్రభుత్వ కాంటాక్ట్ లలో బీసీలకు 42 శాతం అవకాశాలు కల్పించాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అనిల్,దారముని గణేష్, సిద్ధగొని రమేష్ గౌడ్,సిద్ధ గొని నరేష్ గౌడ తదితరులు పాల్గొన్నారు



# వీణవంక మండలో పలు కుటుంబాలను పరామర్శించిన కొమ్మిడి రాకేష్ రెడ్డి

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 26) వీణవంక మండలం లక్ష్మక్క పల్లి గ్రామానికి చెందిన నాగిడి (బతుకమ్మ) అనారోగ్యంతో చనిపోగా అంతిమయాత్రలో పాల్గొని వారికి మనోధైర్యం కల్పించారు అలాగే దేశాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ (నల్ల పుల్లారెడ్డి) అంతిమయాత్రలో పాల్గొన్నారు నర్సింగాపూర్ గ్రామస్థుడు వంగల సమ్మిరెడ్డి అంతిమయాత్రలో పాల్గొని వారి కుటుంబాలకు మనో ధైర్యాన్ని నింపిన రాకేష్ రెడ్డి

# మధ్యాహ్న భోజనం పకడ్బందీగా అమలు చేయాలి -జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.26,
భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరిలోని గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు.పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకమును పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు.
మధ్యాహ్న భోజన పథకంలో వండిన వంటలను పరిశీలించారు.విద్యార్థులకుకలెక్టర్‌స్వయంగా వడ్డించారు. భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు.

## జార?ండ్ రాష్ట్రంలో రాంచీ లో జరిగే జాతీయ స్థాయి అల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ కి మహబూబాబాద్ జిల్లా నుండి బాంబ్ స్క్వాడ్ కానిస్టేబుల్ అంజయ్య ఎంపిక



మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 26
మహబూబాబాద్ జిల్లా జార?ండ్ రాంచీ లో 2025 జనవరి 13 నుండి 17 వరకు జరిగే అల్ ఇండియా పోలిస్ డ్యూటీ మీట్ 2నెలలు సెక్యూరిటీ వింగ్ మొయినాబాద్ లో ఇంటలిజెన్స్ ఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో ట్రైనింగ్ కు ఎంపికయ్యారు తెలంగాణ రాష్ట్రం నుండి బాంబ్ స్క్వాడ్ తనిఖీల్లో లో భాగంగా రూం సెర్చ్ విభాగానికి ఎంపికయ్యారు, ఈ సందర్భంగా ఈరోజు మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య ని మర్యాదపూర్వకముగా కలిశారు.ఈ కార్యక్రమం లొ ఆర్.ఐ అడ్మిన్ అనిల్ పాల్గొన్నారు.

## స్టేట్ స్పోర్ట్స్ చైర్మన్ కు సత్కరించిన జిల్లా గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
భువనగిరి పట్టణం లో ని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద స్టేట్ స్పోర్ట్స్ చైర్మన్ కు సత్కరించిన జిల్లా గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ గారు
ఈ సందర్భంగా తన పదవి కీ సహకరించిన శివ సేన రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## యూటీఎఫ్ జిల్లా మహా సభలను విజయవంతం చేయాలి జిల్లా కార్యదర్శి



మహబూబాబాద్ జిల్లా,జనసముద్రం న్యూస్
రిపోర్టర్ గంగారం నవంబర్ 26:
గంగారం మండల కేంద్రంలోని ఎమ్మార్సి భవనంలో మండల శాఖ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు
ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి మలకం వీరాస్వామి హాజరై మాట్లాడుతూ.మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో డిసెంబర్ 1 న జరిగే యూటీఎఫ్ జిల్లా మహా సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ సభలో తెలంగాణ విద్యారంగ.అభివృద్ధి.కోసం విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సమస్యల మారగాల మీద చర్చిస్తామని.ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్సీ అలుగు బెల్లి నర్సిరెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి కార్యదర్శులు సోమశేఖరు మల్లారెడ్డి హాజరవుతారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కొత్తగుడా మండల అధ్యక్షులు పునేం రామచందర్ ప్రధాన కార్యదర్శి బోద మంగిలాల్ నరసింహారావు.శ్రీనివాస్ శ్రీరాములు పాల్గొన్నారు.

## బానిస బ్రతుకుల నుండి విముక్తి కల్పించింది భారత రాజ్యాంగం రాజ్యాంగ దినోత్సవం. ప్రచారోద్యం సభ..



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
రాజ్యాంగ దినోత్సవ సభలో ఈ దేశంలో 1950 జనవరి 26 కి ముందు ఉన్న బానిస వ్యవస్థ నుండి విమిక్తి చేసి దేశ పౌరులందరికి అన్ని రంగాలలో సమాన హక్కులను అందించి మనిషిని మనిషిగా గుర్తించేలా చేస్తుంది మన రాజ్యాంగం అని వక్తలు అన్నారు.
ఈరోజు 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజా పర్యవేక్షణ కమిటీ, పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ సంయుక్త నిర్వహణలో రాజ్యాంగ ప్రచారోద్యమ సభ జిల్లా కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగింది.
ఈసందర్భంగా జిల్లా గ్రంధాలయ కమిటీ చైర్మన్ ఎండి ఆవేజ్ చిస్తీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కనుకుంట్ల శ్రీరేఖ బాబురావు, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొత్నక్ ప్రమోద్ కుమార్, దళిత ఐక్యవేదిక అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య లు మాట్లాడుతూ దేశ ప్రజలందరి భవిష్యత్, సంక్షేమం, రక్షణ, అభివృద్ధి కి హక్కులు కల్పించిన గొప్ప రాజ్యాంగం మనదని ఈ రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.
స్వేచ్ఛ, సమానత్వానికి ప్రతీక మన రాజ్యాంగం అని , పాలకులు చిత్తశుద్ధితో రాజ్యాంగాన్ని అమలు చేస్తే ప్రజలందరికీ అన్ని రంగాలలో సమాన ఫలాలు దక్కుతాయని అన్నారు.
రాజ్యాంగం పట్ల దేశ పౌరులందరు అవగాహన కలిగి ఉండాలని, తద్వారా పౌరుని యొక్క హక్కులు, విధులు, భాధ్యతల పట్ల స్పష్టమైన చైతన్యం వస్తుందని ఇందుకోసం కృషి చేస్తున్న ప్రజా పర్యవేక్షణ కమిటీ, పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ సంస్థలను అభినందించారు.
ఈ కార్యక్రమానికి పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్, ప్రజా పర్యవేక్షణ కమిటీ భాద్యులు ఇటుకల దేవేందర్ అధ్యక్షత వహించగా సురుపంగ శివలింగం సమన్వయం చేశారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈరపాక నర్సింహ, పడిగేలా రేణుక ప్రదీప్, మైనార్టీ నాయకులు యం డి అతహర్, సామాజిక ఉద్యమనాయకులు బుగ్గ మైసయ్య, చిలుకమారి గణేష్,బర్రె సుదర్శన్, ప్రమీల, దుబ్బ రామకృష్ణ, దిడ్డి యాదగిరి, అన్నంపట్ల కృష్ణ, కర్తాల శ్రీనివాస్, నాగరం శంకర్, అబ్దుల్లాపురం వెంకటేష్, బర్రె నరేష్, బాసాని మహేందర్, గ్యాస్ చిన్న, డాకురి ప్రకాష్, అందే సాయి, ఎర్ర మహేందర్, కోళ్ల జహంగీర్, జాలిగం శివ అందే నరేష్ , సిల్వర్ రమేష్, వడ్డేపల్లి దాస్, బర్రె నగేష్, lhps రాజు నాయక్ ,మెడి కొటేష్ , కనుకుంట్ల రమేష్ , నిలుగొండ శివశంకర్ ,జై భీం ఆటో యూనియన్ బాబు ,సైదులు, గట్టు మల్లయ్య , ఎల్లస్వామి లు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి మాత సహిత ఆలయంలో నూతన రేకుల షెడ్డు ప్రారంభించిన గందె రాధిక



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నెంబర్ 26)
హుజురాబాద్ పట్టణ శివారులోని రంగ నాయకులగుట్ట సమీపంలో గల పాటిమీద ఆంజనేయస్వామి సరస్వతి మాత సహిత ఆలయంలో భక్తుల సౌకర్యార్థం సరస్వతి మాత ఆలయం ముందు నూతనంగా రేకుల షెడ్డు ఎస్ఎస్పిఆర్ పాఠశాల అధినేత జగన్ వేయించగా చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. జగన్ తో కలిసి ఆ షెడ్డును మున్సిపల్ చైర్పర్సన్ గందే రాధికా శ్రీనివాస్, కౌన్సిలర్ అపరాజ ముత్యంరాజు ప్రారంభించగా ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు తిరుమలయ్య,ప్రదీప్ , రామకృష్ణ రాంబాబు ,వాసు ,దోమ కుంట్ల రాజు ,మరియు భక్తులు పాల్గొన్నారు.కాగా ఈ సందర్భంగా జగన్ ను ఆలయ కమిటీ శాలువతో ఘనంగా సన్మానించారు


## షీ టీమ్స్, భరోసా, ఏ హెచ్ టి యు పై విద్యార్థులకు అవగాహన సదస్సు:షీ టీం ఎస్ఐ సునంద






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 26
మహబూబాబాద్ మోడల్ స్కూల్ మహబూబాబాద్ నందు షీ టీమ్స్, భరోసా మరియు ఏ హెచ్ టి యు ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా అడిషనల్ ఎస్పీ శ్రీ జోగుల చెన్నయ్య ఆధ్వర్యంలో షీ టీం ఎస్ఐ సునంద గారు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినారు.
ఈ కార్యక్రమంలో భాగంగా మోడల్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు షీ టీం గురించి, మరియు దాని యొక్క విధుల గురించి మరియు పోక్సో చట్టాల గురించి, ట్రావెల్ షేఫ్ యాప్ గురించి, మరియు బాలల రక్షణ చట్టాల గురించి (జువైనల్ యాక్ట్) అవగాహన కార్యక్రమం నిర్వహించినారు.
ఈ సందర్భంగా షీ టీం ఎస్ఐ సునంద మాట్లాడుతూ షీ టీం ను సంప్రదించి ఫిర్యాదు చేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని మరియు ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామని, ప్రత్యేకంగా మహబూబాబాద్ ప్రధాన కూడలిలలో, చౌరస్తాలలో, మరియు మండల కేంద్రాలలో షీ టీం పనిచేస్తుందన్నారు. బాధితులు షీ టీం నెంబర్ 8712656935 కానీ 100 కాల్ చేసి వివరాలు తెలపాలని కోరారు.
సమాజంలో మహిళలు మరియు బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువగా వేధింపులకు గురవుతున్నారని, ఇలాంటి సమయంలో జాగ్రత్తగా ఉండాలే తప్ప అదేర్యపడవద్దని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలను షీ టీం కి అందించి సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు.
విద్యార్థిని, విద్యార్థులు అందరూ ప్రయాణ సమయాలలో వారికి రక్షణగా ట్రావెల్స్ సేఫ్ యాప్ ని ఉపయోగించి, సురక్షితంగా ప్రయాణించి గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.ఇట్టి యాప్ గురించి వారి తల్లిదండ్రులకు ,బంధువులకు, స్నేహితులకు కూడా చెప్పి ఉపయోగించుకునేలా చేయాలని సూచించినారు
భరోసా గురించి భరోసా కోఆర్డినేటర్ జోష్ణ భరోసా సేవలు గురించి మరియు ఫోక్సభ చట్టాల గురించి వివరించారు.
యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ గురించి సుప్రజ వివరించారు
ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జి .ఉపేందర్ రావు మరియు అధ్యాపక బృందం, షీ టీం సిబ్బంది అరుణ,రమేష్,
భరోసా స్టాప్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఎంజెఎఫ్ జిల్లా సంయుక్త కార్యదర్శిగా కొమ్ము మహేష్ మాదిగ నియామకం



జనసముద్రం న్యూస్ నవంబర్.26
మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ సూర్యాపేట జిల్లా సంయుక్త కార్యదర్శిగా మేళ్లచెర్వు మండలం రేవూరు గ్రామానికి చెందిన కొమ్ము మహేష్ మాదిగ లను నియమిస్తూ సోమవారం జిల్లా అధ్యక్షులు మొగులూరి వెంకయ్య మాదిగ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ మాదిగ ఆదేశాల మేరకు నియామకం జరిగినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ మాదిగకు,జిల్లా అధ్యక్షులు వెంకయ్య మాదిగకు నియోజకవర్గ అధ్యక్షులు రవీందర్ మాదిగకు కొమ్ము మహేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ హాస్టల్‌లో విద్యార్థినితో నగ్న పూజ?



(జనసముద్రం న్యూస్
పెద్దపల్లి, నవంబర్ 26)
మూడనమ్మకాల ముసుగు లో బాలికల హాస్టల్ వసతి గృహంలో దారుణానికి ఒడిగట్టారు. కనక వర్షం కరుస్తుందని, డబ్బు కుప్పలు తెప్పలుగా వచ్చిపడుతుందని ఏకంగా విద్యార్థినితో నగ్న పూజలకు ఒడిగట్టారు.
హాస్టల్‌లో వంట పని చేసే వంట మనిషి ఈ దారుణా నికి పాల్పడటం ఇంకా విడ్డూరం. ఈ దారుణ ఘటన పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని బాలికల వసతి గృహంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది.

**వివరాల్లోకెళ్తే..**

పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో పొరుగు జిల్లాకు చెందిన ఓ విద్యార్థిని, తన సోదరితో కలిసి ఉంటుంది. బాలిక తల్లిదండ్రులు పేదవారు కావడంతో ప్రభుత్వ హాస్టల్‌లో ఉంటూ అక్కచె ల్లెల్లు చదువుకుంటున్నారు. వారి పేదరికాన్ని ఆసరాగా చేసుకున్న హాస్టల్‌లో పనిచేసే ఓ వంట మనిషి దారుణానికి ఒడిగట్టింది.
ఆ ఇద్దరు బాలికలను చేరదీసినట్టుగా నటిస్తూ పెద్ద కుట్రకు తెరదించింది. వారిలో పెద్దమ్మాయికి మాయ మాటలు చెప్పి.. నగ్న పూజలు చేస్తే కనకవర్షం కురుస్తుందని నమ్మించింది. ఆ డబ్బుతో మీ కుటుంబం అంతా సంతోషంగా ఉండవచ్చని నమ్మబలికింది.
వంట మనిషి మాయ మాటలు నమ్మిన బాలిక ఆమె చెప్పినట్లు చేయ డానికి అంగీకరించింది. ఈ క్రమంలో వారం క్రితం వంట మనిషి ఉండే గదికి ఓ వ్యక్తిని తీసుకువచ్చింది. అక్కడకి బాలికను పిలిపించి అతని ముందర నగ్నంగా ఉండాలని చెప్పింది.
అప్పుడు అతడు ప్రత్యేక పూజలు చేస్తాడని, అప్పుడు డబ్బు బంగారం రాశులు కురుస్తాయని చెప్పింది.దీంతో ఒక్కసారిగా షాక్‌కు గురైన ఆ విద్యార్థిని భయంతో అక్కడి నుంచి పారిపోయింది. మంథని పట్టణంలో ఉన్న తమ బంధువుల ఇంటికి వెళ్లి 4 రోజులుగా అక్కడే తలదాచుకుంది.
అనంతరం అసలు విషయం బాలిక తల్లిదండ్రులకు విషయం తెలియడంతో స్థానికంగా కలకలం రేగింది. బాలిక తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు, బంధువులు హాస్టల్ వద్దకు చేరుకుని సదరు వంట మనిషిని నిలదీశారు.
దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న సీఐ రాజు, ఎస్ఐ రమేశ్ ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సర్దుమనిగేలా చర్యలు చేపట్టారు. బాలికను ప్రలోభ పెట్టిన మహిళను అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు.
విద్యార్థిని తల్లిదండ్రుల ఫిర్యాదు చేయడంతో.. పోలీసులు పోక్సో కేసు నమోదు చేసినట్టు మంథని ఎస్ఐ తెలిపారు. దర్యాప్తు అనంతరం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ధర్మ సమాజ్ పార్టీ కి అలిగే జీవన్ రాజీనామా



కంగ్టి జన సముద్రం న్యూస్
నవంబర్ 26సంగారెడ్డి జిల్లా ,
నారాయణఖేడ్:నియోజకవర్గ పరిధిలో వ్యక్తిగత కారణాల దృష్ట్య ధర్మ సమాజ్ పార్టీ ప్రాథమికసభ్యత్వానికిరాజీనామా చేస్తున్నట్లు అలిగే జీవన్ ఒక ప్రకటనలు తెలిపారు.
ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ సాధన కోసం ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ నాయకత్వం లో వర్గీకరణ సాధన కై పోరాటం కొనసాగిస్తానని,మాదిగ ఉపకులాల కు సామాజిక న్యాయం కోసం ఎంఆర్పిఎస్ లో చేరుతున్నట్లు అలిగే జీవన్ తెలిపారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళిధర్ ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ



మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్.26
మహబూబబాద్ జిల్లా తొర్రూరు మండలంలోజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళిధర్ ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అంధించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను అందరికీ కనిపించే విదంగా ప్రదర్శించాలని, పనిచేయు సిబ్బంది యొక్క వివరాలను మరియు వారి యొక్క అర్హత సర్టిఫికెట్స్ ను ఆసుపత్రులలో వుంచాలని, ఒకవేళ సిబ్బందిని గాని డాక్టర్ లను కానీ మార్చినట్టు ఐతే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ననుసరించి నడిపిస్తున్న సర్టిఫికెట్ గడువు తీరినా రెన్యూవల్ చేయించని విజయలక్ష్మి క్లినిక్ అండ్ డయాగ్నొస్టిక్స్ సెంటర్ కు నోటిస్ లు జారీచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మాస్ మీడియా అధికారి, కొప్పు ప్రసాద్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా “భూక్యా మురళి నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 26
మహబూబాబాద్ జిల్లా లక్ష్మీపురం గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా”భూక్యా మురళి నాయక్ ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ తెలంగాణ లో ఉన్న గిరిజన తండాలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం కావున మన నియోజక వర్గం లో చాలా మంది గిరిజనులు ఉన్నారు కావున మన మానుకోట ను అభివృద్ధి చేయడమే నా లక్ష్యం కావున దీనిలో భాగంగా మన లక్ష్మీపురం గ్రామంలో సీసీ రోడ్ల తో పాటు అన్ని విధాలుగా తమ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తనని మీకు నిను భరోసా ఇస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ మీకు ఎల్లవేళలా అండగా ఉంటుంది. అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నా.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు నవీన్, జిల్లా సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 26
మహబూబబాద్ జిల్లా కేంద్రంలోభారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈ వేడుకలకు మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ .ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:**

దేశ వ్యాప్తంగా 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా, ఘనంగా జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న రోజును గుర్తు చేసుకుంటూ ఈ మధ్యే దేశ వ్యాప్తంగా అమృతోత్సవాలు నిర్వహించుకున్నాం.
రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నది.
రాజ్యాంగం ఆధారంగానే భారతదేశం ఫరిఢవిల్లుతున్నదని ప్రపంచ దేశాలు శ్లాఘిస్తున్నాయి. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేకూర్చడం కోసం రాజ్యాంగాన్ని ఉపయోగించుకుంటున్నారు, గౌరవిస్తున్నారు.
ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం మనది. గతంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగంలో సవరణలు చేసుకున్నాం. భారతదేశంలో అత్యధిక జనాభాతో పాటు అత్యధిక యువశక్తి ఉన్న దేశమిది.రాజ్యాంగబద్ధంగా మన దేశంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నాం.భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించుకోవడం కోసం, మౌలిక జీవన విలువలను ముందుకు తీసుకెళ్లేందుకు రాజ్యాంగం మార్గం చూపుతుంది. అశోక చక్రంలో, సత్యమేవ జయతే నినాదంలో, త్రివర్ణ పతాకంలోని విలువలను అమలు చేసేలా, భావితరాలకు చాటిచెప్పేలా అందరూ కృషి చేయాలి.ప్రజాస్వామికంగా ఎన్నికైన నాయకులు ఈ విషయంలో శ్రద్ధ చూపించాలి.
ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు, మైనార్టీ నాయకులు, పట్టణ నాయకులు, వార్డ్ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## మహబూబాబాద్ నీటి పారుదల శాఖ ఈ ఈ.ని నిజాం చెరువు చుట్టుప్రక్కల పట్టా భూముల్లో ప్లాట్లు ఉన్న యాజమానులు కలవడం జరిగింది.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 26
మహబూబాబాద్ నీటి పారుదల శాఖ ఈ ఈ.ని నిజాం చెరువు చుట్టుప్రక్కల పట్టా భూముల్లో ప్లాట్లు ఉన్న యాజమానులు కలవడం తమ పట్టా భూమిలోని ప్లాట్లు చెరువు శిఖం లో ఉన్నట్టు "తప్పుడు మ్యాప్" తయారు చేసిన విషయం ఆయన ద్రుష్టి కి తీసుకు వెళ్లి, ఇది "నిబంధనలను విరుద్ధమని,"గతం లో 49.05ఎకరాలుఉన్న, నిజాం చెరువుఇప్పుడు 76.5ఎకరాలుగా 27ఎకరాలచెరువు ఎలా పెరుగుతుంది? గతం లో "చెరువు కింద రెండు మూడు వందల ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి.

ఇప్పుడుఎకరంకూడాచెరువుక్రింద వ్యవసాయంలేదని అలాంటప్పుడుచెరువువిస్తీర్ణం ఎలా పెరుగుతుంది?" అంటూ ప్రశ్నించారు.పాత మ్యాప్"ప్రకారం గతం లో మేము లేఅవుట్ చేసిన ప్లాట్లు కొనుగోలు



చేశామని,"నీటిపారుదలశాఖ లో గతం లో మా సర్వే నెంబర్భూములుపట్టా భూములని తెలియజేయడం" ద్వారా కష్టార్జితం" తో సంపాదించిన డబ్బుతో ఆ భూములు కొనుగోలు చేశామని, ఇప్పుడు "పాత మ్యాప్"స్థానం లో మరో తప్పుడు మ్యాప్" మీ శాఖ పేరుతో తయారు చేయించినట్లు ఉందని, తెలియజేయడం తో పాటు, గతం లో అక్రమంగా రెండు సార్లు మత్తడి "పెంచిన విషయం ఈ ఈ ద్రుష్టికి మరో సారి తీసుకెళ్ళడం తో బాటు,పాత మ్యాప్"ప్రకారంఎఫ్టి ఎల్ హద్దులునిర్ణయించాలని అందరు కోరడం జరిగింది.

తప్పుడు మ్యాప్"తనద్రుష్టికి కూడా వచ్చిందని, ఉన్నతాధికారులకు కూడా ఈ విషయమై ఫిర్యాదు అందిందని, దీని పై త్వరలోనే "పూర్తి స్థాయిలో విచారణ" జరిగే అవకాశం ఉందని, అందరికీ న్యాయం జరిగేలా తనవంతుగా ప్రయత్నిస్తానని ఈ ఈ హామీఇచ్చారు.

ఈ నికలిసినవారిలో తెలంగాణ ముస్లిం సంఘాల జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అహ్మద్ ఖాన్,చిత్తలూరి వెంకటేశ్వర్లు,మడత యాదగిరి, ఆసిఫ్,కదిరేయాదగిరి,గీసగానికుమార్,మల్లంశ్రీను, అజ్మీరా వీరభద్రం, ప్రవీణ్ కుమార్,రాం ప్రసాద్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.అహ్మద్ ఖాన్. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ.తెలంగాణ ముస్లిం సంఘాల జేఏసీ

## పశువుల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలి:-పశు వైద్యాధికారి వీరేశం

మెదక్ జిల్లా ప్రతినిధి, కొల్చారం,
నవంబర్ 26 (జనసముద్రం న్యూస్ ):
జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాఖ వారి సకాహాకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని కొల్చారం మండలంలోని అంసానిపల్లి గ్రామంలో మంగళవారం పశు వైద్యాధికారి వీరేశం ప్రారంభించారు.

ఈ సందర్భంగా పశువైద్యాధికారి వీరేశం మాట్లాడుతూ పశువులలో అక్టోబర్, నవంబర్ నుంచి మార్చి వరకు బఫెలో బ్లీడింగ్ సీజర్ కాబట్టి ఈ టైంలో వాటికి ఎదుకు రావాలని సకాలంలో పశువులకు మందులు ఇవ్వడం వల్ల పశువుల యొక్క ఫలదీకరణ జరిగి రైతులకు మేలు






జరుగుతుందని ఈ క్యాంపు ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ గట్టయ్య వేణుగోపాల్, ఓఎస్ మహిపాల్ గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి, గోపాలమిత్ర ప్రవీణ్, శ్రీకాంత్, దీపక్, మానయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలోనే సబ్బండవర్గాలకు న్యాయం :ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





జన్నారం రిపోర్టర్ జనసంద్ర న్యూస్ నవంబర్ 26
పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, ప్రజా ప్రభుత్వంలో గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం జన్నారం మండలంలోని పొన్కల్ గ్రామంలో నూతన సిసి రోడ్ నిర్మాణ పనులు, లోతుర్రే గోండుగూడా గ్రామంలో నూతన అంగన్వాడీ భవనం నిర్మాణ పనులకు, మురిమడుగు గ్రామంలో పౌల్ట్రీ షెడ్లను ప్రారంభించారు. అదేవిధంగాప్రజాపాలనవిజయోత్సవకార్యక్రమాలలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీతోనే సబ్బండ వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. గత పదిఏళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలో నెట్టివేసిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ వస్తుందన్నారు. అనేక ప్రతిష్టాత్మకమైన సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలోఅధికారులు,కాంగ్రెస్పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి

**- ధాన్యం తరలింపులో మిల్లర్ల అలసత్వాన్ని సహించం....**
**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్....**

మెదక్ జిల్లా ప్రతినిధి, నంబర్ 26
(జనసముద్రం న్యూస్ ):-
కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలోని ఐకెపివరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మెదక్ జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించిన, అనంతరం మండల కేంద్రంలోని సత్యసాయి రైస్ మిల్ మరియు కేజీవీబీ పాఠశాలలో వంటగదిని, వంటలనువండేవస్తువులనుపరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసి,రైతులకు సత్వరమే వారి అకౌ%శీ%ట్లలో డబ్బులు జమ చేయాలన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండాలని ఆదేశించారు. ధాన్యం తరలింపులో మిల్లర్ల అలసత్వాన్ని సహించమన్నారు.

ధాన్యం లోడింగ్ అన్లోడింగ్ లో ఇబ్బంది





కలగకుండాఉండేందుకుమిల్లర్లుసహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం తాసిల్దార్ గఫర్ మియా, ఆర్ ఐ ప్రభాకర్, సుశీల్వా, సబిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి...**
**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**

ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మంచినాణ్యమైనపౌష్టికఆహారాన్నిఅందించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి లోటు పట్లు లేకుండా చూడాలన్నారు.

వంట గది,వంట సామగ్రిని ఎపుడు శుభ్రంగా ఉంచాలని,కేజీవీబీ పాఠశాల సిబ్బందికి సుంచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, డిఇఓ రాధా కిషన్, కొల్చారం వైద్యాధికారి రమేష్, కొల్చారం ఎంఈఓ సత్యనారాయణ రాజు, పంచాయతీ సెక్రెటరీ అంజయ్య, కొల్చారం కెజివిబీ అధికారి ధరణి, ఎంపీహెచ్ఓ మదన్మోహన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంజెఎఫ్ ఆధ్వర్యంలో గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీ కి ఘన సన్మానం

యాదాద్రి భువనగిరి జిల్లా
నవంబర్.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంధాలయం చైర్మన్ గా నూతనంగా నియామకమైన భువనగిరి పట్టణానికి చెందిన యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జ్ ఎండి అవేస్ చిస్తీకి మంగళవారం జిల్లా కేంద్రంలో మైనార్టీ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండి ఇంతియాజ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షానూర్ ఆధ్వర్యంలో స్థానిక ఏఎమ్ఆర్ షాదిఖానా ఆవరణలో జరిగిన కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీని పూల మలాలు,శాలువాలతోఘనంగా సన్మానించారు.

అనంతరం మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మైనార్టీ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి.ఇంతియాజ్ అహ్మద్,ప్రధాన కార్యదర్శి షానూర్ బాబాలు మాట్లాడుతూ మైనారిటీ



నాయకులు అవేస్ కు గ్రంధాలయ చైర్మన్ పదవి రావడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు.రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఒక మైనార్టీ యువకుడికి గ్రంధాలయ చైర్మన్ గా నియమించడం హర్షనీయమన్నారు.

నూతనంగా నియమకమైన యువకుడు అవేస్ చిస్తీ జిల్లా వ్యాప్తంగా మైనార్టీల సమస్యలపై దృష్టి సారించి వాటిని పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు.ఎంజెఎఫ్ రాష్ట్ర నాయకులు,సీనియర్ జర్నలిస్టులుమహ్మద్ రఫీ,మహమ్మద్ షరీఫ్,మహమ్మద్ ఇబ్రహీం,మమ్మద్ ఖుర్షీద్ పాష,చిన్న బత్తిని మత్యాస్ లు మాట్లాడుతూ మైనారిటీ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలని గ్రంధాలయ చైర్మన్ ను కోరారు.అదేవిధంగా జిల్లా కేంద్రంలో భూత్ బంగ్లాను తలపిస్తున్న ఎమ్మార్ షాదిఖానాను ఆధునికరించి కనీస మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.దీనిపై స్పందించిన గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీ మాట్లాడుతూ షాదిఖానా ఆధునీకరణ పనుల గూర్చి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఎంతో ఆత్మీయతతో తనను సన్మానించిన ఎంజెఎఫ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ సభ్యులు ఇస్తియాక్ బురాన్,జహంగీర్ జాకిర్, సుజావోద్దీన్,ఉస్మాన్,ఉస్మాన్,అఫ్జల్,రెహమాన్,ఫెరోజ్, సిరిల్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థి కుమారి శైలజ మృతి ప్రభుత్వ హత్య!:ధరావత్ రాజు నాయక్

**- శైలజ మృతిపై హైకోర్టు జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలి**
**-ధరావత్ రాజు నాయక్ జిల్లా అధ్యక్షులు లంబాడి హక్కుల పోరాట సమితి**



యాదాద్రి భువనగిరి జిల్లా
నవంబర్.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:-గిరిజన విద్యార్థి శైలజ మృతిపై హైకోర్టు జడ్జిచే న్యాయ విచారణ జరపాలి.శైలజ మృతి రాష్ట్ర ప్రభుత్వ హత్యగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ భావిస్తున్నది.

గిరిజన విద్యార్థి శైలజ మృతి పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలి.కొమరం భీం జిల్లా వాంకడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థి కుమారి శైలజ మృతి చెందడాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి ఆమె మరణం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కనబడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా సంవత్సరం కావస్తున్న ఆశ్రమ పాఠశాలలు,గురుకుల పాఠశాలలు,సంక్షేమ శాఖ హాస్టలను నిర్లక్ష్యం చేస్తూ ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థుల చదువులకు దూరం చేయాలని ఒక దురుద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్న తీరు సోచినీయమని లంబాడి హక్కుల పోరాట సమితి భావిస్తుంది.

ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ హాస్టళ్లపైన ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నగిరిజన సంక్షేమ శాఖ అధికారులు అదేవిధంగా ఈ గిరిజన సంక్షేమ శాఖకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ముఖ్యమంత్రి దగ్గరనే ఈ శాఖ మంత్రి ఉంచుకొనిఈసంక్షేమశాఖకుమంత్రినినియమించకపోవడం చూస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వ వైఖరి స్పష్టంగా అర్థమవుతుంది గిరిజనుల పట్ల,గిరిజన విద్యార్థుల పట్ల ఈ ప్రభుత్వం నీకి ఏ విధమైన నిర్లక్ష్యం చూపిస్తుందో మనం సంవత్సర కాలంగా చూస్తూనే ఉన్నాం,గత నెల 30వ తేదీన వాంకిడి ఆశ్రమ పాఠశాలలో భోజనం తిని 60 మంది విద్యార్థులు అవస్థకు గురి కావడం చూస్తూ ఉంటే హాస్టల్ లపై ప్రభుత్వ నియంత్రణ ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు ఇంతటి నిర్లక్ష్యానికి గురి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ విద్యార్థిని మృతికి బాధ్యత వహిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తున్నది.

## డిసెంబర్ 1న నిర్వహించే వార్షికోత్సవ సదస్సును విజయవంతం చేయండి



జన్నారం రిపోర్టర్ జనసముద్ర న్యూస్ నవంబర్ 26
జన్నారం: జన్నారం రెండ్లగూడ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రైతు సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జస్టిస్ చంద్రకుమార్ విశ్రాంతర హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ తెలంగాణ రైతు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 1 ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఐదో వార్షికోత్సవ సదస్సు నిర్వహిస్తున్నందున అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభ ముఖ్య ఉద్దేశం ఏమిటంటే రైతు ఆత్మహత్యలను నివారించుతో సహనంతో కష్టాన్ని అధిగమించాలని ఆర్థిక ఇబ్బందుల వలన ఎవరు ఆత్మహత్యలు రైతులు చేసుకోరాదని రైతులకు ఆత్మ ధైర్యం కల్పించి స్వామినాథన్ కమిషన్ సిఫారసు మేరకు కనీస మద్దతు ధర చేయాలని ప్రభుత్వానికి కోరనుట తెలిపారు 50 సంవత్సరాలు దాటిన కౌలు రైతుకు రైతు కూలీలకు 15000 పెన్షన్ ఇవ్వాలని రైతులకు బీమా పంట కల్పించాలని అతిఉసి అనావృష్టి వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని నివారించి సేంద్రియ ఎరువులను సబ్సిడీ ద్వారా అందించాలని నకిలీ విత్తనాలు అరికట్టాలని నకిలీ విత్తనాలను ఉత్పత్తి చేసే సంస్థలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని కౌలు రైతు రక్షణ కల్పించి రైతులకు అందించే రుణ సాయం రైతుబంధు రుణమాఫీ సబ్సిడి కొనసాగించాలని గిడ్డంగులు ఏర్పాటు చేసి పంటలు ఆకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని వివరించారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అసైన్మెంట్ భూముల్లో ప్రభుత్వం తిరిగి తీసుకోకూడదని పరిశ్రమల వలన కాలుష్యం ఏర్పడి వ్యవసాయదారులకు నష్టం జరుగుతుందని పరిశ్రమల కొరకు రైతులకు నుండి భూమి సేకరణ చేసే భూమికి బదులు మరోచోట అదే స్థాయిలో భూమి ఇవ్వాలని తమ డిమాండ్లను ద్వారా డిమాండ్లను నెరవేర్చడం కోసం ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం కొరకు రైతు సంక్షేమ సమితి హార్నిశలు రైతుల కోసం పాటుపడుతుందని ఈ సభను ఐదో వార్షికోత్సవాన్ని దిగ్విజయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సమితి సభ్యులు మీ ఇంద్రసేన నరసింహ వద్ద వెంకటరెడ్డి, కొండగర్ల పవన్ కళ్యాణ్ హై కోర్టు న్యాయవాది, అల్లం లచన, తదితరులు పాల్గొని ప్రసంగించడం జరిగింది. అనంతరం హైదరాబాదులో జరిగే ఐదవ వార్షికోత్సవ సదస్సును విజయవంతం చేయాలని వక్తలు కోరారు.


## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

జనసముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం నవంబర్ 26
ఈ రోజు గంగారం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవం లేదా సంవిధాన్ దివాస్ నవంబర్ 26 ను గంగారం మండల MRPS అధ్యక్షులు మెంతిని సురేష్ ఆధ్యర్యంలో MRPS గంగారం మండల కమిటీ ఘనంగా నిర్వహించడం జరిగింది.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ B.R అంబేద్కర్ గారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన MRPSఅధ్యక్షులు మెంతిని సురేష్ మరియు మండల కమిటీ ఈ సందర్భంగా MRPS అధ్యక్షులు మాట్లాడుతూ.భారత్ దేశం ప్రతి ఏడాది నవంబర్ 26 న రాజ్యాంగ దినోత్సవం లేదా సంవిదాన్ దివాస్ ను జరుపుకుంటుంది.ఈ ప్రత్యేకమైన రోజు భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26 న దత్తత పొందిన గట్టాన్ని గుర్తుచేసుకుంటూఉంది.ఆ రోజున రాజ్యాంగ అసెంబ్లీ ఆమోదించింది.అయితే అది 1950 జనవరి 26 న అమల్లోకి వచ్చింది.దేశ ప్రజలు స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్టు 15. న గణతంత్ర దినోత్సవం జనవరి 26 న పెద్ద ఎత్తున జరుపుకుంటారు అని రాజ్యాంగ దినోత్సవం ప్రారంభం 2015 నవంబర్ 19 న కేంద్ర ప్రభుత్యం అధికారికంగా నవంబర్ 26 ను రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిందని అని 2015 లో అంబేద్కర్ 125 వ



జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అతని ఆశయలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు.రాజ్యాంగ దినోత్సవ వేడుకలుసందర్భంగాస్కూల్లుకాలేజీలు విశ్వవిద్యాలయాలు ప్రతేక కార్యక్రమాలు నిర్వహిస్తారని అంబేద్కర్ తన విద్యాభ్యాసం కోసం ఆటంకాలను అధికమించారు. విదేశాల్లో పర్యటించి అగ్రశ్రేని గ్రాధాలయాలో పుస్తకాలు చదివి గణనీయమైన జ్ఞాన్నాని పొందారని అందుకే భారత రాజ్యాంగ రూపకర్త గా ఆయనను ప్రతిష్టించారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో MRPS అధ్యక్షులు మెంతిని యాకయ్య వెంకటేష్.పేరికా కిరణ్ స్టాలిన్ రామస్వామి.దార చిరంజీవి విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రేణుక మాతా అభిషేకం.



మెదక్ జిల్లా ప్రతినిధి, కొల్చారం, నవంబర్ 26
(జనసముద్రం న్యూస్ ):-
రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోతాయని మ్యాదరి అర్చన నాగరాజు, మ్యాదరి యాదమ్మ విఠల్ దంపతులు కోరుకున్నారు. ఆది శక్తి పరాశక్తి అయినా ఎల్లమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాల నిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 49 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ప్రకాష్ పంతులు వేద మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గపార్ మియా, డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్, ఏపిఓ మహిపాల్ రెడ్డి , మాజీ సర్పంచ్ ఉమా రాజగౌడ్,రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్,లక్ష్మి నారాయణ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,దుర్గపతి,అనిల్, సత్య నారాయణ గౌడ్, సుధాకర్ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



## భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు






జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బిజెపి జిల్లా నిర్వహించడం జరిగింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీ పాశం భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మరియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 1.డిసెంబర్ 1 నుండి 5 వరకు మండల కేంద్రాలలో బైక్ ర్యాలీలు, 2 ప్రభుత్వం ఇచ్చిన హామీలు , స్థానిక ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీలు వైఫల్యంపై ఛార్జ్ షీట్, 3. బహిరంగ సభ లు నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా యాత్ర ప్రముఖ శ్రీ దాసరి మల్లేశం , యాత్రసహప్రముక్ శ్రీ ఏలే చంద్రశేఖర్ పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ కర్నాటి ధనంజయ్య, పొత్తంశెట్టి రవీందర్, ఆలేరు నియోజవర్గం ఇంచార్జి పడల శ్రీనివాస్,వట్టిపల్లి శ్రీనివాస్, , బీజేపీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ,జిల్లా నాయకులు j శ్యామ్ సుందర్ రెడ్డి , కె అచ్చయ్య, చంద్ర శేఖర్ రెడ్డి, రచ్చ శ్రీనివాస్, సత్తయ్య, పిట్టల అశోక్ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి లక్ష్మీ నారాయణ గౌడ్ , పట్నం కపిల్ ,ఇతర నాయకులు పాల్గొన్నారు

## రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం



యాదాద్రి భువనగిరి జిల్లా
నవంబర్.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం చిన్నరావులపల్లి గ్రామంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.అనంతరం నాయకులు,కార్యకర్తలతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,గడ్డం బాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి కి పూర్వవైభవం తీసుకురావాలి



జనసముద్రం న్యూస్,నవంబర్.26 :
అమనగల్ పట్టణంలో పార్టి కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి, కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జి .అండే కార్ యాదిలాల్.మాట్లాడుతూ. టిడిపి కి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు పార్టీ శ్రేణులంత కృషి చేయాలని. పిలుపునిచ్చారు.సభ్యత్వ నమోదు ను పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఆయన కోరారు .టీడీపీ. కార్యాలయం వద్ద మంగళవారం టీడీపీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ కోశాదికారి అర్థం నర్సింహ్మ, రాష్ట్ర వాణిజ్య సెల్ కార్యదర్శి కండె సత్యనారాయణ లతో కలిసి సభ్యత్వ నమోదును యాదిలాల్ ప్రారంభించారు. సభ్యత్వ నమోదులో దేశంలో ప్రాంతీయ పార్టీలకు టీడీపీ. ఆదర్శంగా నిలుస్తుందన్నారు. టీడీపీ ఆవిర్భావంతో తెలుగు జాతికి ప్రపంచ వ్యాప్తంగా ఎన్టీఆర్ ఒక గుర్తింపు తీసుకువచ్చారని చెప్పారు. క్రమ శిక్షణ కు టీడీపి. మారుపేరని తెలిపారు. దేశ రాజకీయాలలో ప్రస్తుతం టీడీపీ క్రియాశీలక పా త్ర పోషిస్తుందని యాదిలాల్ పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక పార్టీ టీడీపీ అనిఅన్నారు. కార్యకర్తలను నాయకులుగా తీర్చి దిద్ది దేశానికి అందించిన ఘనత టీడీపీ కే దక్కిందన్నారు. ప్రజా సమస్యలపై టిడిపి నాయకులు, కార్యక లు ప్రజల పక్షాన పోరాటాలు సాగించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఏపీతో పాటు తెలంగాణ అభివృద్ధి పార్టీ కార్యకర్తలు శ్రేయస్సు కు టీడీపీ అదినేత, సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు యాదిలాల్ తెలిపారు. గతంలో రూ. 2 లక్షలు ఉన్న ప్రమాద భీమాను రూ. 5 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. సభ్యత్వం తీసుకున్న వారికి డిజిటల్ కార్డు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా మండల నాయకులు ఎన్.టి పంచాక్షరీ ఖాదర్, గాజుల పద్మనాభం, సురమల్ల సత్తయ్య, వెంకటేశ్, శీలం వెంకటయ్య, వజ్రలింగం, సింహ్మయ్య, కాలే, శివ, జంగయ్యగౌడ్, పూనం. వెంకటేశ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు..

## గ్రామాల అభివృద్ధికే ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది:ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్ నియోజకవర్గం,
నవంబర్ 26, (జన సముద్రం న్యూస్)ఉట్నూర్ :
రాష్ట్ర ప్రభుత్వం మారుమూల గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పరచడమే లక్ష్యంగా కృషి చేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం ఉట్నూరు మండలంలోని కన్నాపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ, అదేవిధంగా బోయవాడ కాలనీలో నూతన అంగన్వాడి భవనానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని రాజ్యాంగ పీఠికను చదువుతూ ప్రతిజ్ఞ చేశారు. ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. గ్రామాల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే తమ లక్ష్యం అన్నారు. ఉట్నూర్ మండలంలోని కన్నాపూర్, బోయవాడా గ్రామస్తులు ఎమ్మెల్యేను పూలమాలతో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీ, సర్వ శిక్ష ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వాలి.

## టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్ డిమాండ్.



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 26 నవంబర్
కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు(కేజీబీవీ), అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముల్కల కుమార్, ఖాజా ఫహీమోద్దీన్ జావిద్ , ఎం .ఏ.ఖాద్రీలు ఒక ప్రకటనలో “డిమాండ్” చేశారు.
ఈసందర్భంగా గోల్కొండ శ్రీధర్ మాట్లాడుతూ
చాలిచాలని జీతాలతో జీవితాలు గడుపడం రోజు రోజుకు భారం అవుతుందని, నిత్య అవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అందుకుంటున్నాయని పని భారం ఎక్కువ అవుతున్నా జీతాలు పెరుగటం లేదని ఉపాధ్యాయులు, ఉద్యోగులు వాపోతున్నారన్నారు. టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త దశలవారీ పోరాటంలో భాగంగా నవంబర్ 27, 28 తేదిల్లో భోజన విరామ సమయంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏళ్ల తరబడి తక్కువ వేతనంతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందని వెంటనే ప్రభుత్వం స్పందించి తగు నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలను చేపట్టానున్నారని అన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం





జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 26.
మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని హాలో పార్టీల నాయకులు వివిధ సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం వారు జన్నారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ ముసాయిదా నవంబర్ 26న ఆమోదించిన జనవరి 26న అమల్లోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిజెపి నాయకులు ,టిఆర్ఎస్ పార్టీ నాయకులు,అంబేద్కర్ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నవాబుపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి రాజ్యాంగ అమలు దినోత్సవము



చిగురుమామిడి
జనసముద్రం న్యూస్ నవంబర్ 26:
ఈరోజు చిగురుమామిడి మండల నవాబుపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ . అంబేద్కర్ గారి రాజ్యాంగ అమలు దినోత్సవముపురస్కరించుకొనిసందర్భంగా EGS(ఉపాధి హామీ పథకం) నిధులనుండి కంకణాల సదాశివరెడ్డి అనే రైతుకు పామాయిల్ తోట మంజూరు అయినందున నేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు జరిగింది ఇట్టి కార్యక్రమములో గ్రామ కార్యదర్శి సంపత్ గారు, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్, మండల సోషల్ మీడియా కో కన్వీనర్ బోయిని వేణుగోపాల్, సింగల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్,గ్రామ ఫిల్డ్ అసిస్టెంట్ బోయిని ఆది మల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేశం, ఠాగూర్ దిలీప్ సింగ్ , ముదిరాజ్ సంగం గ్రామ శాఖ అధ్యక్షుడు గుల్ల కనకయ్య గారు మరియు EGS కూలీలు ,రైతులు పాల్గొన్నారు.

## బీబీనగర్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం





యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలంలోని పలు గ్రామాలలో సీసీ రోడ్డులు,పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,చెరుకు అచ్చయ్య గౌడ్,గడ్డం బాల్ రెడ్డి,కాసుల ఆంజనేయులు గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య,మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి,మాజీ సర్పంచులు తంతరపల్లి అంజయ్య గౌడ్,బెజ్జంకి నరేందర్ రెడ్డి,బొమ్మగాని బసవయ్య గౌడ్,బెజ్జం శ్రీనివాస్,పిఎసిఎస్ డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి,నాయకులు ఆల్వ రామకృష్ణారెడ్డి,రక్తాన్ని కృష్ణ, ఎర్రబోతు నరసింహారావు,పంజాల శ్రీనివాస్ గౌడ్,ఆలేటి రామ్ కొండల్,బద్దం వాసుదేవ రెడ్డి,దూడల మధు,ఆరుముల్ల రాజు,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిమితికి మించి స్కూల్ పిల్లలను , ప్రయాణికులను ఆటోలో రవాణా చేస్తున్న ఆటో , ఆటో డ్రైవర్ పై ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన స.హ. చట్టం.కార్యకర్త, సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ




జనసముద్రం న్యూస్ : నవంబర్ 26 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)
పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో కొడపత్రి శ్రీనివాస్ అనే ఆటో డ్రైవర్ టిఎస్ 22 టి 0545 అను నెంబర్ గల ఆటోను రాఘవపూర్ నుంచి పెద్దపల్లికి పెద్దపల్లి నుంచి రాఘవపూర్ కు స్కూల్ పిల్లలను , ప్రయాణికులను చేరవేస్తూ ఆటో నడుపుతున్నాడు. కానీ ఆ ఆటో మధ్యలో చెక్క పట్టి పెట్టి డ్రైవర్ సీట్ కు ఇరువైపులా చెక్క పట్టిలు ఏర్పాటు చేసి స్కూల్ పిల్లలను తీసుకెళ్లే సమయంలో ఆటోలో 22 మంది స్కూల్ పిల్లలను కూర్చోపెట్టి తీసుకువెళ్తాడు. అలాగే ప్రయాణికులను తీసుకువెళ్లే సమయంలో 12 నుంచి 15 మందిని తీసుకువెళ్తాడు. ఇలా తాను నడిపే ఆటోలో పరిమితికి మించి స్కూల్ పిల్లలను , ప్రయాణికులను ఆటోలో ఎక్కించి నడుపుతున్నాడని రాఘవపూర్ గ్రామం నుంచి పెద్దపల్లి కి వెళ్ళే రాజీవ్ రహదారి అనేది జిల్లా కేంద్ర మార్గం ఉండటం వలన ఎక్కువ వాహనాల రాకపోకలు జరుగుతున్నాయని కొడపత్రి శ్రీనివాస్ అనే ఆటో డ్రైవర్ పరిమితి మించి ఆటోలో స్కూల్ పిల్లలను , ప్రయాణికులను రవాణా చేయడం వలన అనుకోకుండా రాజీవ్ రహదారిపై జరిగే ప్రమాదాలు వలన ప్రాణ నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఇట్టి ఆటో డ్రైవర్ పై ఆటో పై విచారణ జరిపి వాహనాలు చట్టం నియమ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ తేదీ : 25 నవంబర్ 2024 సోమవారం రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారని బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

## యధేచ్ఛగా కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణా యజమాని పై కేసు నమోదు.





జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 26 నవంబర్
కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గంలో గల ప్రముఖ వ్యాపార కేంద్రం జమ్మికుంట లో యధేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా కొనసాగుతూనే ఉంది.
మంగళవారం రోజున ఉదయం ఏడు గంటల ప్రాంతాన జమ్మికుంట నందు బ్లూ కోర్ట్ సిబ్బంది విధులు నిర్వహించుకొని పోలీస్ స్టేషన్ వస్తున్న క్రమంలో ఎస్సారెస్పీ కెనాల్ కొత్తపెల్లి వద్ద ఒక ఇసుక ట్రాక్టర్ ఆపి వాటి యొక్క పేపర్లు చెక్ చేయగా వాటికి పేపర్లు లేనందున పిట్ల అంజి r/o కోరపల్లి అనునతను అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నాడని సదరు వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సిఐ వరంగంటి రవి తెలిపారు.

## ప్రభుత్వ వసుతి గృహాల్లో తనిఖీ



జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట్ మండలం
నవంబర్ 26 మెదక్ జిల్లా
చిన్నశంకరంపేట్మండల కేంద్రంలోని ప్రభుత్వ వసతి గృహాలను మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటయ్య తనిఖీ చేశారు ఎస్సీ ఎస్టీ హాస్టళ్లతో పాటు కస్తూర్బా పాఠశాల మోడల్ స్కూల్ హాస్టల్ లను తనిఖీ చేసి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను నమోదు చేసుకున్నారు భోజన ఏర్పాటను పరిశీలించారు వంటనిర్వాహకులు పరిశుభ్రతను పాటించాలని సూచించారు విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించాలని కోరారు వెంట ఎంపీడీవో దామోదర్ వెంట ఎంపీడీవో దామోదర్ తదితరులు ఉన్నారు.

## వీణవంక మండలో పలు కుటుంబాలను పరామర్శించిన కొమ్మిడి రాకేష్



జనసముద్రం న్యూస్ (కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 26)
లక్ష్మక్క పల్లి గ్రామానికి చెందిన నాగిడి (బతుకమ్మ) అనారోగ్యంతో చనిపోగా అంతిమయాత్రలో మరియు దేశాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ (నల్ల పుల్లారెడ్డి) అంతిమయాత్రలో మరియు నర్సింగాపూర్ గ్రామస్థుడు వంగల సమ్మిరెడ్డి అంతిమయాత్రలో పాల్గొని వారి కుటుంబాలకు మనో ధైర్యాన్ని నింపిన రాకేష్

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



జనసముద్రం న్యూస్ భీమారం:
భీమారం మండలంలోని దాంపూర్ గ్రామంలో సిసి రోడ్ పనులను కాంగ్రెస్ నాయకులు మంగళవారం రోజున ప్రారంభించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు పోడేటి రవి మాట్లాడుతూ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డంవివేక్ వెంకటస్వామి సహకారంతో భీమారం మండలంలోని 11 గ్రామ పంచాయతీల పరిధిలో సిసి రోడ్లు డ్రైనేజీల త్రాగునీటి కోసం బోర్ వెల్స్ పనులను చేపడుతున్నట్టు రాబోయే రోజులలో భీమారంమండలాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో దాంపూర్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ నాగ శిల్ప పంచాయతీ కార్యదర్శి వేముల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డిభూక్యా లక్ష్మణ్ రమేష్ భాస్కరరెడ్డి పాల్గొన్నారు

## భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరిపిన శ్యాంపూర్ గ్రామ ప్రజలు



ఖానాపూర్ నియోజకవర్గం, నవంబర్ 26, (జనసముద్రం న్యూస్):– ఖానాపూర్ నియోజకవర్గం, ఉట్నూర్ మండలంలోని శ్యాంపూర్ గ్రామంలో ప్రజా పాలన దినోత్సవనీ, భారత రాజ్యాంగదినోత్సవంపునస్కరించుకొని ఆగ్రామస్తులుగ్రామసభనిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆ గ్రామసభ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవించాలన్నారు. చట్టానికి అందరూ సమానమేనని రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని శ్యాంపూర్ గ్రామస్తులు కోరారు. ఈ యొక్క కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణకు పని చేస్తుందని ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. అనంతరం ఆ గ్రామ సమస్యలపై గ్రామ సభలో చర్చించుకున్నారు. గ్రామ పరిశుద్ధ కార్మికులను, ఉపాధి హామీ కూలీలను సీనియర్ సిటిజన్ లను, సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఐకెపి సిబ్బంది, మాజీ సర్పంచ్ జగదీష్ జాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాకూరి రాములు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.

# పల్లెనిద్రతో సమస్యలు పరిష్కారం

**- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు::**

**- 530 కేజీల గంజాయిస్వాధీనం: 66 కేసులు నమోదు: రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ (ఐపీఎస్):**





జన సముద్రం న్యూస్ జైపూర్:
రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ (ఐపీఎస్) అన్నారు మంగళవారం రోజున జైపూర్ ఏసిపి కార్యాలయాన్ని సందర్శించారు అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జైపూర్ సబ్ డివిజన్ పరిధిలో పోలీసుల పనితీరు కేసుల నమోదు గురించి అలాగే జైపూర్ సబ్ డివిజన్ పరిధిలో గంజాయి అమ్మకం వినియోగం అనుమతి లేని రెస్టారెంట్లు నిర్వహణ అక్రమ మద్యం పేకాట బియ్యం అక్రమ రవాణా ఎస్సీ ఎస్టీ కేసుల నమోదు విచారణగోదావరి తీరం వెంట 12 ఫెర్రీ పాయింట్ల వద్ద పటిష్ట బందోబస్తు మహారాష్ట్ర చతిస్గడ్ లో మావోయిస్టులపై అక్కడి ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా వారు తెలంగాణకు వచ్చే అవకాశం ఉన్నందున డ్రోన్ కెమెరా ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు ఈ మధ్యకాలంలో జరిగిన మహారాష్ట్ర ఎన్నికలలో తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులు పెట్టి అక్రమ మద్యం డబ్బు తరలించకుండా నిరోధించగలిగామని ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు పూర్తి చేసినందుకు జైపూర్ సబ్ డివిజన్ పోలీసులను అభినందించారు అలాగే పోలీస్ అధికారులు గ్రామాల్లో పల్లె నిద్ర ద్వారా సమస్యలు తెలుసుకోవచ్చని సబ్ డివిజన్ పరిధిలో అసాంఘిక శక్తులు రౌడీషీటర్లపై నిరంతరం నిగా ఉంటుందని రాబోయే రోజుల్లో ఆపరేషన్ చభుత్ర చేపట్టబోతున్నట్టు రాత్రి 11 గంటల తర్వాత ప్రజలు రోడ్లపై ఉండవద్దని అత్యవసర పనులపై బయటికి వెళ్లే వారికి మినహాయింపు ఉంటుందని రామగుండం పోలీస్ కమిషనర్ కమిషనర్ ఎం శ్రీనివాస్ (ఐపీఎస్) తెలిపారు ఈ సమావేశంలో జైపూర్ ఏసిపి ఏ వెంకటేశ్వర్లు శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్ చెన్నూరు సిఐ రవీందర్ చెన్నూరు రూరల్ సిఐ సుధాకర్ పాల్గొన్నారు

# నెరవేరిన కంగ్టి గ్రామస్తుల కల చౌరస్తా నుండి శ్మశాన వాటిక వరకు సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఖేడ్ ఎమ్మెల్యే



కంగ్టి ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 26 సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో నీ సుభాష్ చంద్రబోస్ కూడలి నుండి శ్మశాన వాటిక వరకు
కంగ్టి మండలంగ్రామ కేంద్రం పరిధిలోని SC కాలనిలో ఈరోజు నూతన బీటీ రోడ్డు ను సుభాష్ చంద్రబోస్ విగ్రహం నుండి నుండి తడ్కాల్ రోడ్డు వరకు మొత్తం 2కోట్ల 5లక్షల రూపాయల నిధులతో తో బీటీ రోడ్డు మంజూరు చేయించిన సందర్భంగా ఈరోజు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి
అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోడ్డును ఏర్పాటు చేయాలని ప్రజలు ఎంతో ఇబ్బంది అవుతుంది అని గత ప్రభుత్వంలో ప్రజలు ఎన్నో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు అయినా గత ప్రభుత్వం లోని టిఆర్ఎస్ నాయకులు ఈ రోడ్డు గురుంచి గాని ఇక్కడి ప్రజల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు నేను ఎన్నికల సమయం లో రోడ్డు వేస్తానని మాటఇచ్చిన ప్రకారం నేను గెలిచిన మొదటి సంవత్సరంలోనే శంకుస్థాపన చేసి వేయిస్తున్నం అని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు లిపట్లోళ్ల చంద్ర శేకర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి మరియు రాకేష్ కుమార్ షేట్కర్ రాష్ట యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షథుల్ సాబ్ సిడిసీ చైర్మన్,దామా నాగన్న మాజీ ఎంపీపీ, సర్దార్ నాయక్ మాజీ జడ్పీటీసీ,వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్,పండరి రెడ్డి,బాబు పాటిల్,బసి రెడ్డి, కుర్తె శ్రీనివాస్ రెడ్డి, మాధవ రావు,మనోహర్, జ్ఞానేశ్వర్ పాటిల్,కాలే రాజు,గణేష్,విఠల్,మోగులప్ప,బాబు రావు,చంద్ర రెడ్డి,పల్లవి పరుశురాం,శివాజీ నాయక్,మరియు కంగ్టి గ్రామానికి చెందిన ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో మహోత్సవాలు

**భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో పుష్పాలతో మహోత్సవాలు.**



జనసముద్రం న్యూస్
హుస్నాబాద్ నవంబర్26:
75వ భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు దళిత సంఘాలు కుల సంఘాలు.బహుజన నాయకుల ఆధ్వర్యంలో నిర్వహణ.ఎల్కతుర్తి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో పుష్పాలతో మహోత్సవాలు జరిపినారు ఎల్కతుర్తి మండల భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు రేణిగుంట్ల సాంబయ్య.మాజి ఎల్కతుర్తి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాక రమేష్.బీఎస్పీ మండల అధ్యక్షులు జూపాక శ్రీను. నేతకాని కుల సంఘం మండల అధ్యక్షులు గొలిపెల్లి రవి.మాజీ జిపి వార్డు సభ్యులు గొడిశాల వినయ్ గౌడ్.గొల్ల కురుమ కుల సంఘం పెద్దలు నరిగ రాజయ్య గడ్డం ఇస్తారు గడ్డం ఐలయ్య నాయి బ్రాహ్మణ కుల సంఘం పెద్దలు మురారి వేణు విశ్వబ్రాహ్మణ కుల సంఘం పెద్దలు కందుకూరి రాజు నాయకులు. ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు వేముల కృష్ణకర్.పాలడుగుల శ్యామ్. యూత్ నాయకులు అంబాల కిరణ్. అంబాల రాజయ్య.జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్.

# మైనర్ బాలిక అదృశ్యం
# తల్లి దండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు.



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్
ప్రతినిధి: 26 నవంబర్
జమ్మికుంట లో ఓ మైనర్ బాలిక అదృశ్యం కావడంతో తల్లి దండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ వరంగంటి రవి తెలిపారు.

**వివరాల్లోకి వెళ్ళితే**

మంగళవారం రోజు తేదీ: 26-11- 2024 రోజున ఫిర్యాదు దారులు అయిన కొడిదల భాగ్య భర్త బక్కయ్య కులం వడ్డెర స్థానికంగా మోతుకులగూడెం జమ్మికుంట తన కూతురైన కొడిదల అఖిల వయసు 16 సంవత్సరాలు అనునామే కనిపించకపోవడంతో తన తల్లి అయిన కొడిదల భాగ్య ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సిఐ వరంగంటి రవి మాట్లాడుతూ ఒక ప్రకటనలో తెలిపారు.

## జంపల్లి గ్రామ అభివృద్ధియే లక్ష్యంగా మూడవత్ రాజేందర్ నాయక్ స్పందించిన ఎమ్మెల్యే కుంభం



యాదాద్రి భువనగిరి జిల్లా
జనసముద్రం న్యూస్,నవంబర్.26,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
బీబీనగర్ మండలం జంపల్లి నుండి అనాజిపురం వయా కొత్త రెడ్డి నాయక్ తండ మీటే తండా,రావి పహాడ్ తండా మీదుగా అనాజిపురం గ్రామం వరకు రోడ్డు నిర్మాణం కొరకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసిన బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ మూడవత్ రాజేందర్ నాయక్. ఈ కార్యక్రమంలో కోరిమిల్ల రాజేశ్వర్ గౌడ్,ఏర్పుల నాగరాజు బానోత్ రాముల నాయక్ ధరావత్ గోపి నాయక్ సతీష్ నాయక్ వినోద్ నాయక్ లింగా నాయక్ కిషన్ నాయక్ వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవాలు



జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 26
మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని మురిమడుగు గ్రామపంచాయతీ యందు ప్రజా పాలన-విజయోస్తవాలు కార్యక్రమం లో భాగంగా దండెం సత్తవ్వ w/o అశోక్ పౌల్ట్రీ ఫార్మ్ ని ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు భూమి పూజ చేసి పనులు ప్రారంభించటం జరిగింది.ఈ కార్యక్రమంలో జన్నారం మండల ఎంపీడీఓ శశికళ , apo రవీందర్ , apm బుచ్చన్న , గ్రామ పంచాయతీ సెక్రటరీ ఆత్రం జంగు , EC విలాస్ సార్ Ta భాగ్యలక్ష్మి మేడం , Ta రాజేందర్ ,జాడి రాజేశ్వర్ ఉప సర్పంచ్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొనటం జరిగింది.

## యాదాద్రి భువనగిరి జిల్లాలో124 కేజీల భారీ ఎత్తు 24 కోట్ల విలువచేసే డ్రగ్ పట్టివేత.



యాదాద్రి భువనగిరి జిల్లా.జనసముద్రం జిల్లా న్యూస్ ప్రతినిధి:
జిల్లాలో భారీ ఎత్తున డ్రగ్స్ తయారు చేస్తూ తరలిస్తున్న ముఠాను తెలంగాణ నార్కిటిక్ బ్యూరో ,రాచకొండ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ లో ముఠా గుట్టు రట్టు చేశారు. 24 కోట్ల విలువ చేసే 120 కేజీల నిషేధిత
ఎఫీడ్రైన్, మెఫిడ్రోన్ సింథటిక్ డ్రాగ్ తరలిస్తున్న వ్యక్తులను గూడూరు టోల్ ప్లాజా వద్ద అదుపులోకి తీసుకున్నట్లు భువనగిరి జోన్ డిసిపి రాజేష్ చంద్ర మీడియా సమావేశంలో తెలిపారు.యాదగిరిగుట్ట మండలం రామోజీ పెట్ శివార్లలో మూసివేసిన యాదాద్రి లైఫ్ సైన్స్ కెమికల్ పరిశ్రమ అడ్డాగా చేసుకోని డ్రగ్స్ తయారుచేసి ముంబైకి తరలిస్తున్నట్లు డీసీపీ తెలిపారు.
నేతి కృష్ణ రెడ్డి ,ఫైజాన్ అహ్మద్ (ముంబై), చెపురి సునీల్ (డ్రైవర్) ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు, వాసుదేవ్ చారి,బాను ప్రసాద్ ,సల్మాన్ షేక్ డోల (ముంబై) ,సత్యనారాయణ (కెమిస్ట్రీ) ఐదుగురు పరారీలో ఉన్నారని టౌన్ సిఐ సురేష్ కుమార్ రూలర్ సిఐ చంద్రబాబు, ప్రభాకర్ పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని మీడియా సమావేశంలో డీసీపీ వెల్లడించారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాము- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
గంగాధర మండల కేంద్రంలో రూ.10 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సత్యం.. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తోంది. ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ప్రభుత్వం ప్రణాళిక చేస్తోంది. చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నాము. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన ఏడాది కాలం విజయవంతంగా పూర్తి చేసుకుంది.
రానున్న రోజుల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధిలోకి దూసుకెళ్తుందని ఆకాంక్షిస్తున్నాము. సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి అని అన్నారు.
ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, పడాల రాజన్న ,తాళ్ళ శ్రీనివాస్, రోమాల రమేష్, దుబ్బాసి బుచ్చయ్య,రామిడి రాజిరెడ్డి,సత్తు కనుకయ్య,బట్టు లక్ష్మణ్ నారాయణ ,కర్ర విద్యాసాగర్ రెడ్డి, వోడ్నాల యగ్నేష్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, జాగిరపు శ్రీనివాసరెడ్డి, పడితపల్లి కిషన్, అట్ల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 75 వ భారత రాజ్యాంగ దినోత్సవం



: జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట్ మండలం నవంబర్ 26 మెదక్ జిల్లా:
చిన్న శంకరంపేట పట్టణంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ ఎంఈఎఫ్ ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా అధ్యాపకుడు వేణుమాధవ్ మాట్లాడుతూ భారతదేశం కి రాజ్యాంగం ఆత్మ వంటిదని ఈ దేశాన్ని నడిపించేటువంటి జీవనాడి అని పేర్కొన్నారు.. టీచర్ సత్యనారాయణ మాట్లాడుతూ రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని అంబేద్కర్ సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అలాగే ఎంఈఎఫ్ మండల అధ్యక్షులు వివిధ సంఘాల ప్రతినిధులు అందరూ పాల్గొని అంబేద్కర్ని కొనియాడారు

# ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమం

**చాకుంట గ్రామంలో పలు అభివృద్ధి పనులకు కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే**





చొప్పదండి(జనసముద్రం న్యూస్):
ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని చాకుంట గ్రామంలో 20 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవనం, మరో 20 లక్షలతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం మొత్తం 40 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న పనులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి భూమి పూజ చేసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వములో ప్రజా ప్రభుత్వం ఏర్పడి జనరంజక పాలన సాగిస్తూ సంవత్సరం పూర్తి కావస్తున్న నేపథ్యంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటిలో వేగం పెంచడానికి అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాబోవు రోజుల్లో చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, తహశీల్దార్, ఎంపీడీవో, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ లో ఘనంగా భారత రాజ్యాంగ 75వ దినోత్సవ వేడుకలు



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్ 26)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ పరిధి ఉమ్మడి ఘట్కేసర్ మండలం అంబేద్కర్ మాల సంఘం అధ్యక్షుడు గనుమల్ల మల్లేష్ అధ్యక్షతన ఘనంగా భారత రాజ్యాంగ 75వ దినోత్సవ వేడుకలు జరిపారు.భారతదేశంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా దేశ ప్రజలఅందరికీ న్యాయం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడిన సందర్భంగా అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయంటే అది రాజ్యాంగం గొప్పతనమే.ఈ ప్రపంచంలో పలు దేశాలు తమ రాజ్యాంగానికి తగ్గట్లు నడుస్తున్నాయి.అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లోని మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉంది.అందరినీ సమానంగా చూడాలని,అందరికీ అవకాశాలివ్వాలని,ఏ వ్యక్తి అయినా తనకు నచ్చిన మతాన్ని స్వీకరించొచ్చని,ఎవరికైనా ప్రశ్నించే హక్కు ఉంటుందని,ఎవరైనా రాజకీయాల్లోకి వచ్చి అధికారాన్ని చేపట్టొచ్చని ఇలా అనేక హక్కులన్నీ కూడా రాజ్యాంగం ద్వారా కల్పించినవే.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ మాల సంఘం అధ్యక్షులు ఎజ్జల రఘు,ఘట్కేసర్ మండల ప్రధాన కార్యదర్శి గుమ్మడి మురళి,తాల్క రాములు,గడ్డం అశోక్,ధార నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి మండల కేంద్రంలో అంబేద్కర్ రాజ్యాంగ అమలు దినోత్సవం



( జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 26)
చిగురుమామిడి మండల నవాబుపేట గ్రామంలో డాక్టర్ బి.అర్ .అంబేద్కర్ రాజ్యాంగ అమలు దినోత్సవము పురస్కరించుకొని సందర్బంగా ఉపాధి హామీ పథకం నిధులనుండి కంకణాల సదాశివరెడ్డి అనే రైతుకు పామాయిల్ తోట మంజూరు అయినందున నేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఇట్టి కార్యక్రమములో గ్రామ కార్యదర్శి సంపత్ ,గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్, మండల సోషల్ మీడియా కో కన్వీనర్ బోయిని వేణుగోపాల్, సింగల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్,గ్రామ ఫిల్డ్ అసిస్టెంట్ బోయిని ఆది మల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేశం, ఠాగూర్ దిలీప్ సింగ్ , ముదిరాజ్ సంగం గ్రామ శాఖ అధ్యక్షుడు గుల్ల కనకయ్య గారు మరియు కూలీలు ,రైతులు పాల్గొన్నారు..

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో మహొత్సవాలు

**భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో పుష్పాలతో మహొత్సవాలు.**



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ నవంబర్26: 75వ భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు దళిత సంఘాలు కుల సంఘాలు.బహుజన నాయకుల ఆధ్వర్యంలో నిర్వహణ.ఎల్కతుర్తి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో పుష్పాలతో మహొత్సవాలు జరిపినారు ఎల్కతుర్తి మండల భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు రేణిగుంట్ల సాంబయ్య.మాజి ఎల్కతుర్తి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాక రమేష్.బీఎస్పీ మండల అధ్యక్షులు జూపాక శ్రీను. నేతకాని కుల సంఘం మండల అధ్యక్షులు గొలిపెల్లి రవి.మాజీ జిపి వార్డు సభ్యులు గొడిశాల వినయ్ గౌడ్.గొల్ల కురుమ కుల సంఘం పెద్దలు నరిగ రాజయ్య గడ్డం ఇస్తారు గడ్డం ఐలయ్య నాయి బ్రాహ్మణ కుల సంఘం పెద్దలు మురారి వేణు విశ్వబ్రాహ్మణ కుల సంఘం పెద్దలు కందుకూరి రాజు నాయకులు. ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు వేముల కృష్ణకర్.పాలడుగుల శ్యామ్. యూత్ నాయకులు అంబాల కిరణ్. అంబాల రాజయ్య.జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్.

# 75వ భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం.



**- భారత రాజ్యాంగ రచన ఒక సంక్లిష్టం.కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎర్రోళ్ల చైతన్య**

**- రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడం.**

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ నవంబర్26: ఎల్కతుర్తి మండలం, కోతులనడుమ గ్రామంలో డాక్టర్ బి.అర్ . అంబేద్కర్ రాజ్యాంగం అమలు లోకి వచ్చిన దినోత్సవము పురస్కరించుకొని

కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎర్రోళ్ల చైతన్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచన ఒక సంక్లిష్టం.దీనికి కారణం.దేశంలో అనేక మతాలు,తెగలు,ఆదీవాసీలు, దళితులు,అణగారిన,పీడనకుగురైనవర్గాలు.తదితరులున్నారు.వీరి ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగ రచన ఒక సవాల్‌లాంటిదే.ఈ నేపథ్యంలో భారత మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేతృత్వంలోని రాజ్యాంగ సభ డా.బాబాసాహెబ్ అంబేద్కర్ సారథిగా డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటైంది. రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఎంతగానో శ్రమించారు.రాజ్యాంగమంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు,శాసనసభల రూపకల్పనే కాదు కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించాలన్నది ఆయన ప్రధానాశయం. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపుదిద్దుకుంది.అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారతరాజ్యాంగం ఉన్నతవిలువలు కలిగిందంటూ 75వ భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు దళిత సంఘాలు కుల సంఘాలు.బహుజన నాయకుల ఆధ్వర్యంలో దళిత బిడ్డను సన్మానించడం జరిగింది.కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అధికారి సారంగపాణి ఫీల్డ్ అసిస్టెంట్ ఎదురుగట్ల రాజేష్,ఎర్రోళ్ల చైతన్య కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ శాఖ నాయకులు శ్రీపతి మొగిలి,ఎర్రోళ్ల రాజేష్ మాజీ సర్పంచి బోయినపల్లి బాపురావు,మాజీ వార్డ్ సభ్యులు సంపత్ ఎండి అంకుష్ తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ రూల్స్ పై శ్రీ చైతన్య విద్యార్థుల అవగాహన ర్యాలీ




(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 26)

హుజరాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ తో హుజురాబాద్ పోలీసు సంయుక్తంగా హుజురాబాద్ పట్టణం నందు అంబేద్కర్ చౌరస్తా దగ్గర ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఇందులో చైతన్య స్కూల్ విద్యార్థులు రహదారి నుండి వెళ్లే మోటార్ వాహనదారులకు హెల్మెట్, సీట్ బెల్ట్, మైనర్ డ్రైవింగ్ తదితర అంశాలపై అవగాహన పోలీసు వారి సహాయంతో కల్పిస్తూ వారికి గులాబీ పువ్వులను ఇవ్వడం జరిగింది. ఇట్టి ప్రోగ్రాంలో విద్యార్థుల పాటు హుజురాబాద్ పోలీసు పాల్గొని అందరికీ అవగాహన కల్పించడం జరిగింది. ప్రజలు వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని విధిగా హెల్మెట్స్, సీట్ బెల్ట్, ధరించాలని మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని

ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తిరుమల్ అవగాహన కల్పించడం జరిగింది .

ప్రజలకు స్కూలు విద్యార్థులచే అవగాహన కార్యక్రమం చేపట్టిన హుజురాబాద్ ఇన్స్పెక్టర్ ని మరియు విద్యార్థులను పలువురు అభినందించడం జరిగింది

# మునగాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్& ఎం.ఎస్.పి. ఆధ్వర్యంలో ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

### హాజరైన జడ్పీ సీఈవో మండల ప్రత్యేక అధికారి బి శిరీష



మునగాల నవంబర్ 26 జనసముద్రం న్యూస్

మునగాల: మండలకేంద్రంలోని ఎమ్మార్పీఎస్ & ఎం.ఎస్.పి.మండలఅధ్యక్షులుగుడిపాటికనకయ్య,లంజపల్లి శ్రీను,ఆధ్వర్యంలో75వ భారతరాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడంజరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ సీఈవో మండల ప్రత్యేక అధికారి బి శిరీష,మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని రచించి అందరికీ స్వేచ్ఛ స్వాతంత్రాన్ని ప్రసాదించి మహిళలకు హక్కులు కల్పించి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటుహక్కును కల్పించి,బడుగుబలహీనవర్గాలకు మైనార్టీ వర్గాలకు విద్యా వైద్యం రాజకీయ అవకాశాలను కల్పించిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని,ఈసందర్భంగా కొనియాడినారు,ఈకార్యక్రమంలో పాల్గొన్న అందరితో అంబేద్కర్ రాజ్యాంగాన్ని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది,ఈకార్యక్రమంలో మండల తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్, ఏపీవో శైలజ,పంచాయతీసెక్రెటరీ చంద్రశేఖర్,ఎమ్మార్పీఎస్& ఎంఎస్.పి. మండల ఇన్చార్జి లంజపల్లి శ్రీనుమాదిగ, మహాజనసోషలిస్ట్ పార్టీజిల్లా ప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శిపాతకోట్లనాగరాజుమాదిగ,ఎమ్మార్పీఎస్ మండలఉపాధ్యక్షులు గద్దల అశోక్,ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు:గుడిపాటి కనకయ్య, మొలుగూరి శ్రీకాంత్, కొలికపంగు శ్రీను, ఎల్ వినయ్ కుమార్, ఎల్ వెంకటేశ్వర్లు, ఎస్కే కాసిం, తదితరులు పాల్గొన్నారు.

# గీతా జయంతి ఆహ్వాన పత్రిక అందజేత



జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ నవంబర్ 26 : మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని రోటి గూడ గ్రామంలోని గీతాశ్రమంలోజరిగే గీతా జయంతి కార్యక్రమాలను విజయవంతం చేయాలని గీతాశ్రమ వ్యవస్థాపకులు శ్రీ శ్రీ శ్రీ మౌన స్వామి, గీతాశ్రమ అధ్యక్షులు కొంతం శంకరయ్య కోరారు. మంగళవారం జన్నారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శశికళ ,తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్లకు ఆహ్వాన పత్రిక అందజేశారు. డిసెంబర్ 10 నుండి 12వ తేదీ వరకు గీతాశ్రమంలో గీత జయంతి కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

# 75వ రాజ్యాంగం దినోత్సవ వేడుకలు



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి : 26 నవంబర్

కరీంనగర్ అంబేద్కర్ చౌరస్తాలో 26వతేది మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి ప్రసంగించిన ప్రముఖ వ్యాపారి సామాజికవేత్త ఎం. శ్రీనివాస్ కుమార్.1949 నవంబరు 26వ తేదీన కానిస్టిట్యుయెంట్ అసెంబ్లీ ఆఫ్ ఇండియా కానిస్టిట్యూషన్ ఆఫ్ ఇండియాను అడాప్ట్ చేసుకోగా 1950 నవంబరు 26 నుండి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 26వ తేదికి 75 వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని .ఈ 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న,బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రముఖ వ్యాపారి సామాజికవేత్త ఎం. శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ అందరితో రాజ్యాంగ పీఠికను చదివించాలని సూచించారు. ప్రజలు రాజ్యాంగ పీఠికను తెలుసుకొని రాజ్యాంగం యొక్క సారాంశాన్ని సంక్షిప్త నేటి సమాజంలో ప్రజలను ప్రభుత్వాలు కేవలం ఓటరు గానే పరిగణించబడుతుంది. అందుకు అనేక సంక్షేమ పథకాలను ఓటరుకు ఎర చూపుతు తద్వారా ప్రభుత్వా నిర్మాణానికి అధికారాన్ని చేపట్టడానికి తన వైపు తిప్పుకుంటున్నది. అభివృద్ధి సంక్షేమం అనే నిరంతర ప్రక్రియ అని పథకాల ద్వారా ప్రభుత్వాలపై ఆధారపడే విధంగా ఎర చూపుతున్నది. అభివృద్ధి సంక్షేమం లో ప్రజలు భాగస్వాములు కావలసిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయాల్లో వ్యాపారులు భాగస్వాములు కావడం చేత వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించుకోవడం కొరకు ప్రభుత్వాలు సహకరిస్తున్నాయి, తద్వారా ఓటరుగా మాత్రమే మిగిలిపోతున్నారు. ప్రజలకు ఉచిత పథకాలు సంక్షేమ పథకాలు ఓటరు తన వైపు తిప్పుకొని అధికారాన్ని దక్కించుకొని రాజకీయంగా కులాలు, మతాలు, వర్గాల పేరుతో ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్నాయి. రాజ్యాంగాన్ని రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులను ప్రజలకి అందని ద్రాక్షగా మిగిలిపోతున్నది. రాజ్యాంగం కల్పించిన ఆదేశాలను హక్కులను పాలనలో కొనసాగుతున్నట్లు చెబుతున్న అది అనేక సందర్భాలలో కనిపించటం లేదు. ప్రజల్ని ప్రలోభాలకు గురి చేస్తున్న పద్ధతి ఎన్నికల్లో పోటీ లో కనిపిస్తుంది. ప్రతి బాధ్యతగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ వ్యాపారి సామాజికవేత్త ఎం. శ్రీనివాస్ కుమార్ తెలిపారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

### రఘునాథపురం గ్రామంలో అంగన్వాడీ బిల్డింగ్ కు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య







జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి: యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో నూతన అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు.

అంతక ముందు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా గ్రామంలోని గ్రామపంచాయతీ కార్మికులకు జాతీయ ఉపాధి హామీ పథకంలో వందరోజులు పూర్తి చేసుకున్న వృద్ధులకు సన్మానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయవత్సవాలలో భాగంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నరు.అందులో భాగంగా ఆలేరు నియోజకవర్గం రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# భారతరాజ్యాంగ దినోత్సవంలో హైకోర్టు న్యాయవాది నర్రి స్వామికి ఘన సన్మానం



చౌటుప్పల్ జన సముద్రం న్యూస్ నవంబర్ 26 ఇండియన్ ప్రజాకాంగ్రెస్ ,మాతృదేవోభవ సంస్థ,తెలంగాణ సామాజిక చైతన్య వేదిక,అనేక మహిళా సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాదులో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ జాతీయ లీగల్ అడ్వైజర్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఐపీసీ పార్టీ జాతీయ అధ్యక్షుడు మాతృదేవోభవ సంస్థ జాతీయ అధ్యక్షుడు శ్రీధర్ నర్రి స్వామి గారిని శాలువతో సన్మానించి అంబేద్కర్ గారి ప్రతిమని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదం పొందిన రోజు అనేక సంస్థలు ఒక న్యాయవాదిగా పనిచేస్తున్న నన్ను సన్మానించడం చాలా సంతోషకరం అంబేద్కర్ సుమారుగా మూడు సంవత్సరాలు కష్టపడి భారత్ రాజ్యాంగాన్ని నిర్మించడం కోసం ప్రపంచంలోని రాజ్యాంగంల అన్నింటిని చదవడం జరిగింది నవంబర్ 26న రాజ్యాంగ ముసాయిధను రాజ్యాంగ పరిషత్ కమిటీ ఆమోదం తెలిపింది ఈ రోజుని భారత జాతీయ న్యాయ దినోత్సవం గా భారతదేశ వ్యాప్తంగా జరుపుకోవడం చాలా సంతోషకరం అన్నారు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీధర్ మాట్లాడుతూ న్యాయ సేవల ద్వారా అనేకమందికి ఉచిత న్యాయ సలహాలు రాజకీయ సామాజిక రంగాల్లో సలాలిస్తున్నటువంటి అంబేద్కర్ వారసత్వాన్ని న్యాయవాద వృత్తి ద్వారా ముందుకు తీసుకుపోతున్న న్యాయవాది నర్రి స్వామి నీ సన్మానించడం మా సంస్థలన్నీ అంటే తరపున సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో మాతృదేవోభవ కృష్ణమూర్తి పుష్పాంజలి విజయదుర్గ ఫైనాన్స్ రాజు మోసం చంద్రశేఖర్ మజ్జిగ కృష్ణ రాజేశ్వరి నక్కరాజు అనిమల్ల శ్రీరామ్ ప్రతిజ్ఞ చారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీ డీ రవీందర్ రెడ్డి



జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట: నవంబర్ 26: పట్టణంలోని స్థానిక ప్రభుత్వ దళిత బాలుర వసతి గృహాన్ని ఆ శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి వాకబు చేశారు. అంతేకాకుండా వసతి గృహంలో వినియోగిస్తున్న ఆహార పదార్థాలు, వసతి గృహానికి సరఫరా అవుతున్న నిత్యావసర సరుకుల నాణ్యత గురించి వసతి గృహ సంక్షేమాధికారి రాజు ను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేవలం నాణ్యమైన సరుకులనే ఆహారంలో వినియోగించాలని, ప్రభుత్వం నుంచి సంబంధిత కాంట్రాక్టర్ లకు బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని డీ డీ వివరించారు.ఆహార పదార్థాల నాణ్యత విషయంలో రాజీ పడవద్దని ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. స్టాక్ రూమ్ ను సందర్శించి పలు సూచనలు చేశారు. మెనూ ప్రకారం భోజనం ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చలి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.వసతి గృహ పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ ఆకస్మిక తనిఖీలో డీ డీ వెంట వసతి గృహ సంక్షేమాధికారులు రాజు, రాజు కుమార్, సిబ్బంది ఉన్నారు.




# విద్యార్థిని శైలజ మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

### పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ప్రభంజనం



ఖానాపూర్ నియోజకవర్గం నవంబర్ 26 జన సముద్రం న్యూస్ వాంకిడి ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలో హైరాబాదులో చికిత్స పొందుతూ మృతిచెందిన విద్యార్థిని శైలజ

మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి అని పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ప్రభంజనం డిమాండ్ చేశారు

విద్యార్థిని శైలజ కి వైద్యం అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని పేర్కొన్నారు. విద్యార్థిని మృతిలో నిర్లక్ష్యం వహించిన ఐటీడీఏ పీవో, ఏ టీ డబ్లు ఓ, డి టి డబ్ల్యూ ఓ, లను వెంటనే విధుల నుండి తొలగించాలి

రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి

తక్షణమే విద్యార్థిని శైలజ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి, 50 లక్షల ఎక్స్గ్రేషియా కుటుంబానికి ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పి డి ఏస్ యు నాయకులు వినయ్, అరుణ్,నరేష్ రాజు,శ్రీను రమేష్, తదితరులు పాల్గొన్నారు

## లక్కిరెడ్డిపల్లె జడ్పీఎహ్ హై స్కూల్ నందు రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

లక్కిరెడ్డి పల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 26

లక్కిరెడ్డిపల్లె జెడ్పీఎహ్ హైస్కూల్ హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ విజయ మోహన్ బాబు ఉపాధ్యాయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి మన భారత జాతికి చేసిన సేవ ఎనలేనిదని రాజ్యాంగం గురించి స్టూడెంట్ కి వివరించి అంబేద్కర్, ఆయన కమిటీ మెంబర్స్ ని స్మరించుకుంటూ వారి జ్ఞాపికకు పూలమాల వేసి హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్యాంగం దేశ ప్రజలందరికీ న్యాయాన్ని,స్వేచ్ఛను, అందించడమే కాకుండా సమానత్వాన్ని చాటి చెప్పింది అందరికీ న్యాయం అందరికీ, అందరికీ చదువు, ప్రజలు బ్రతకడానికి హక్కులను ఏర్పరిచింది రాజ్యాంగం ఈ రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఆయన కమిటీ రాయడానికి 2 సంవత్సరాల 11 నెల 18 రోజులు పట్టిందని, 1949 నవంబర్ 26 న ఆమోదించబడిందని 1950జనవరి26నరాజ్యాంగంరూపొందించబడింద



ని నవంబర్ 26న ఆమోదించబడింది కాబట్టి ఈరోజు ను రాజ్యాంగ దినోత్సవం గా మనం ఆయన పిల్లలకు తెలియజేశారు

మద్దిరేవుల సచివాలయంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరాల గ్రామం ఈడిగ పల్లె సచివాలయంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని జరపడం జరిగింది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తూ ఆయన స్మరించుకుంటూ ఈరోజు విశిష్టత గురించి



తెలియజేయడం జరిగింది మనందరికీ రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి సచివాలయం సిబ్బంది అక్కడికి వచ్చిన ప్రజలకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకుడు కావలి ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి రజినిస్ రెడ్డి, సిరి బాబు, వేణు,మహిళా పోలీస్ నందిని అగ్రికల్చర్ అసిస్టెంట్ లావణ్య ఆవుల ఆంజనేయులు ఊరి ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## గురజాల ఏపీ మోడల్ పాఠశాలలో
## ఘనంగా జరిగిన సాంఘిక శాస్త్ర మరియు రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

జనసముద్రంన్యూస్, గురజాల, నవంబర్ 26.

ది.26.11.2024 అనగా మంగళవారం గురజాల లోని ఏపీ మోడల్ పాఠశాల నందు రాజ్యాంగ దినోత్సవం మరియు సాంఘిక శాస్త్ర దినోత్సవం వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.ఉషశ్రీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పాఠశాలలోని రాజ్యాంగ నిర్మాత డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఉపాధ్యాయుల సహకారంతో పుష్పాలంకరణ గావించి వారికి నివాళులు అర్పించి విద్యార్థులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంఘిక శాస్త్ర ప్రాజెక్టు ప్రదర్శనను ప్రధానోపాధ్యాయురాలు



వి.ఉషశ్రీ ప్రారంభించారు.

అనంతరం విద్యార్థులకు సోషల్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించి పోటీలలో గెలిచిన విద్యార్థులకు మరియు ఉత్తమ ప్రాజెక్టు



చేసిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఉపాధ్యాయులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామీణ సడక్ యోజన -4 క్రింద గ్రామాల అభివృద్ధి చేయాలి..!!

**- ఉపాధి పథకంలో గ్రామాభివృద్ధి మెండుగా జరగాలి..!!**
**- మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాలలో పనులు విరివిగా సాగాలి అంటున్నా :ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ నవంబర్ 26 జనసముద్రం న్యూస్

కొత్త పనులను చేర్చాలి... గ్రామాల్లో అంతర్గత పనులకు అనుమతివ్వాలి

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ గారితో భేటీ అయిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ హామీ పథకంలో భాగంగా పనులు చేస్తున్న సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణం, అంగన్వాడీ, వ్యవసాయ ఉత్పత్తుల గిడ్డంగులు, మహిళా స్వయం సహాయక సంఘాల భవనాల నిర్మాణాలకు సంబంధించి అంచనా వ్యయం నిధులను పెంచాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ ని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా వరుసగా కేంద్ర మంత్రులతో భేటీ అయిన పవన్ కళ్యాణ్ మంగళవారం శివరాజ్ సింగ్ చౌహాన్ తో పలు కీలకమైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రతిపాదిత అంశాలను శ్రీ పవన్ కళ్యాణ్ కేంద్ర మంత్రి ముందు ఉంచారు.



“ఉపాధి పథకంలో కూలీల బడ్జెట్ ను పెంచడం ఎంతో ప్రయోజనకరం. రూ.2081 కోట్ల కూలీల వేతన సొమ్ములను వెంటనే విడుదల చేసినందుకు ధన్యవాదాలు. అధునాతన వాటర్ షెడ్ల నిర్మాణ పథకం కింద రాష్ట్రానికి 59 ప్రాజెక్టులను కేటాయించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నాం. గిరిజనులకు ఆర్థిక శక్తి పెపొందించేలా కాఫీ తోటలపెంపకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఉపాధి పనుల్లో భాగంగా పిఎమ్ ఆవాస్ యోజన ద్వారా ఇళ్లు కట్టుకోవడానికి 90 రోజులు పని దినాలు ఉంటాయి. అలాంటి వారికి అదనంగా 100 రోజుల పని దినాలు కల్పించాలనేది మా ఆలోచన. దీనిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాము. దీంతో పాటు ఉపాధి నిధులతో శ్మశానవాటికలు, పంచాయతీ భవనాలకు ప్రహరీల నిర్మాణం, దోబిఘాట్ లు, ఆరోగ్య సబ్ సెంటర్లు, గ్రామాల్లో తాగునీటికి అవసరమైన పనులు చేసేందుకు ఉపాధి పథకంలో అవకాశం ఇస్తే గ్రామీణులకు మరింత ఉపయోగపడుతుంది. అలాగే వాటర్ షెడ్ పథకం రాష్ట్రానికి ఎంతో ప్రయోజనకరం. ముఖ్యంగా కరవు ప్రాంతాల్లో ఎంతో ఉపయోగపడే ఈ పథకానికి రాష్ట్ర వాటా నిధులను తగ్గించి 90 : 10 దామాషా ప్రకారం నిధుల కేటాయింపులు జరపాలని కోరుతున్నాము.

**గ్రామీణ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం**

గ్రామీణ రోడ్లను ఆధునీకరించడానికి ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన, ఏపీ రూరల్ రోడ్డు ప్రాజెక్టు, నాబార్డు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ముందుకు వెళ్తున్నాం. రాష్ట్రంలో 2,643 గ్రామాలకు అనుసంధాన రోడ్లు వేయాలని గుర్తిస్తే, దానిలో పీఎం గ్రామీణ సడక్ యోజన కింద 413 రోడ్లు నిర్మాణానికి మాత్రమే అనుమతి లభించింది. 2,230 గ్రామాలకు ఇంకా అనుసంధాన రోడ్లు వేయాల్సి ఉంది. గ్రామీణ సడక్ యోజన %-% 4 కింద గ్రామాల్లోని అంతర్గత దారులు కూడా బాగు చేసుకునేందుకు అవకాశం కల్పించాలి. ముఖ్యంగా పాఠశాలలు, ఆస్పత్రులు, మార్కెట్లు, పరిపాలన భవనాలకు వెళ్లే అధ్వాన రోడ్లను బాగు చేసుకునేందుకు కేంద్రం చొరవ చూపాలి. 100 జనాభా దాటిన గ్రామాలకు సైతం అనుసంధాన రోడ్లు వేసుకునేందుకు పథకంలో చోటు కల్పించాలి” అని కోరారు.

## బేడ బుడగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి కి వినతిపత్రం అందజేత

అనంతపురం, జనసముద్రంన్యూస్, నవంబర్ 26: బేడ, బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికెట్లు అందేలా చొరవ చూపాలని రెండో డివిజన్ బిందెల కాలనీలో మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కి బేడ బుడగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. మా



కులాస్థులకు ఎస్సీ సర్టిఫికేట్లు అందేలా రాష్ట్ర, కేంద్రా ప్రభుత్వాలకు టిడిపితరఫున లేఖ రాయాలని కోరారు. టిడిపి మేనిఫెస్టోల్లో బేడ బుడగ జంగాల జాతికి ఎస్సి సర్టిఫికెట్లు అందేలా కృషి చేయాలని కోరారు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ సానుకూలంగా స్పందించి బేడ బుడగ జంగాల సమస్యల పైన స్పందిస్తూ మీకు న్యాయం జరిగే విధంగా మా వంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం నాయకులు సిరిగిరి నారాయణస్వామి శిరిశాల అంజి,శిరిశాల రాంబాబు,శిరిశాల మల్లీ బలగోల్ల చిన్న మారెన్న, మోతి దస్తగిరి,బలగోల్ల లక్ష్మన్న తాటికొండ కదిరప్ప శిరిశాల రమేష్ రుద్రాక్షల ఆంజనేయులు బలగోల్ల కుల్లయప్ప,మూతి మాధవ. శిరిశాల పవన్ సిరిగిరి సూరి సిరిగిరి జమ్మయ్య మూతి లోకేష్ మోతి రాజు శిరిశాల జాను తదితరులు పాల్గొన్నారు.

## ఫసల్ భీమా క్రింద రైతులు పోర్టల్ లో నమోదు చేసుకోవాలి. ఏవో నిర్మలాదేవి




పుల్లల చెరువు,నవంబర్ 26 (జనసముద్రం న్యూస్)

ప్రస్తుతం రైతులందరు తమ రబీ పంటలకు ఫసల్ భీమా యోజన క్రింద తమ పేర్లను పోర్టల్ లో నమోద చేసుకోవాలని,దీనికి డిసెంబర్ 15 వ తేదీతో గడువు ముగుస్తుందని ఆమె తెలిపారు.మండలంలోని పెద్దపీఆర్సీ తండాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం మంగళ వారం జరిగింది.యాండ్రాపల్లి లో జరిగిన. సమావేశానికి సర్పంచ్ తాళ్లపల్లి. లక్ష్మీ నరసమ్మ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఏవో నిర్మలాదేవి మాట్లాడుతూ,కంది పంట పూతదశలో ఉన్నందున ఐదు శాతం కషాయంతో పురుగును నివారించవచ్చన్నారు.మారుకా మచ్చల పురుగు,శనగ పచ్చ పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నందున స్పైనోషాడ్ 0.3 ఎంఎల్,ఒక లీటర్ నీటికిలేదా ఇమామేక్టోన్ బెంజోయెట్0.6 గ్రాములు,ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఐఎవో రామయ్య,విఏఏ లు రాంబాబు,అనితా కృష్ణ,వెటర్నరీ అసిస్టెంట్లు రాజశేఖర్ నాయక్,సయీద్ పాల్గొన్నారు.

## జీవీఎంసీ కమీషనర్ వినతి పత్రం అందజేసిన గంకల కవిత అప్పారావు

**- 48వ వార్డులో రింగ్ పోల్స్,,వీధి దీపాలు,సీసీ కెమెరాలు ఏర్పాటు చేపట్టాలని అభ్యర్దన**
**-కొండవాలు ప్రాంతం ప్రత్యేక పరిగణలోకి తీసుకొని అభివృద్ధికి సహకరించాలని జీవీఎంసీ కమీషనర్ ను కోరిన గంకల కవిత అప్పారావు**

జనసముద్రం న్యూస్, కంచరపాలెం, విశాఖపట్నం,నవంబర్26,

విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వ వార్డులో నెలకొన్న పలు సమస్యలపై జీవీఎంసీ కమీషనర్ సంపత్ కుమార్ కు జీవీఎంసీ 48వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు మంగళవారం నాడు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసి పలు దీర్ఘ కాళిక సమస్యలు పరిష్కారం చూపి వార్డు అభివృద్ధికి సహకరించాలని కోరారు.

ఈ సందర్బంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ వార్డులో గల సమస్యలు పరిష్కారం చేసేందుకు గుడ్ మార్నింగ్ గంకల అనే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం ద్వారా ప్రతి రోజు వార్డులో పర్యటన చేస్తూ వార్డు ప్రజల సమస్యలు తెలుసుకొని అధికారుల వద్దకు,నాయకుల వద్దకు తీసుకొని వెళ్లి సమస్య పరిష్కారం చూపడానికి



ప్రయత్నం చేయడం జరుగుతుంది.ఇందులో భాగంగా 48వ వార్డులో నెలకొన్న పలు సమస్యలపై జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసీ కమీషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు.వార్డు అంతటా కొండవాలు ప్రాంతం కావడంతో వార్డును ప్రత్యేక పరిగణలోకి తీసుకొని అభివృద్ధికి సహకరించాలని కమీషనర్ ను కోరడమైనదని అన్నారు.వార్డులో ప్రజలకు వీధి దీపాలు,రింగ్ పోల్స్,సీసీ కెమెరాలు,మౌళిక వసతులు ఏర్పాటు చేసి అభివృద్ధికి సహకారం అందించాలని కోరినట్లు తెలిపారు.ఇందులో భాగంగా 48వ వార్డులో పర్యటన చేసి కొండవాలు సమస్యలు పరిష్కారం చూపాలని కోరడమైనదని తెలిపారు. ఈ విషయమై జీవీఎంసీ కమీషనర్ సానుకూలంగా స్పందించారని గంకల కవిత అప్పారావు తెలిపారు.

## శ్రీ ఆనంద ఆశ్రమంలో విశ్వ హిందూ పరిషత్ సత్సంగ కార్యక్రమం నిర్వహించారు



జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

స్థానిక దొనకొండ మండలంలోని విరాట్ నగర్ లో గల ఆనంద ఆశ్రమంలో సమాజం సంఘటం గా ఉండాలని ప్రతిగ్రామగ్రామీణ విశ్వహిందూ పరిషత్. నిర్వహించడానికి కార్యకర్తలకి శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు వక్తలు మాట్లాడుతూ గోమాతని జాతీయ జంతువుగా ప్రకటించాలని గుహత్తేను చేసే వారిని చట్టప్రకారం తగు చర్యలు తీసుకోవాలని ప్రతి దేవాలయాల్లో నిత్య ధూప దీప నైవేద్యాలు జరగాలని హైందవ సమాజంలో అందరూ సంప్రదాయబద్ధంగా ఉండి హిందువులందరూ ఐక్యంగా మన ధర్మాన్ని కాపాడుకోవాలని ప్రతి ఒక్కరూ భక్తి భావనతో ఉండాలని విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో సోమ సుబ్బారావు. సంఘటన కార్యదర్శి వెంకట్ రెడ్డి. విభాగ కార్యదర్శి కోటేశ్వరరావు. ప్రాంత ఓ రచ్చ ప్రముఖులు పాలేరు బ్రహ్మానందరెడ్డి.

ఈ కార్యక్రమానికి వచ్చిన కార్యకర్తలందరికీ శ్రీ భైరవానంద స్వామి అన్ని సౌకర్యాలతో పాటు ఆతిథ్యం ఇచ్చారు

## ఏపీ యమ్ ఎస్ పాఠశాలలో ఘనంగా జరిగిన
## రాజ్యాంగ మరియు సాంఘిక శాస్త్ర దినోత్సవ వేడుకలు

జనసముద్రంన్యూస్, గురజాల, నవంబర్ 26.

ది.26.11.2024 అనగా మంగళవారం గురజాల లోని ఏపీ మోడల్ పాఠశాల నందు రాజ్యాంగ దినోత్సవం మరియు సాంఘిక శాస్త్ర దినోత్సవం వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.ఉషశ్రీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పాఠశాలలోని రాజ్యాంగ నిర్మాత డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఉపాధ్యాయుల సహకారంతో పుష్పాలంకరణ గావించి వారికి నివాళులు అర్పించి విద్యార్థులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంఘిక శాస్త్ర ప్రాజెక్టు ప్రదర్శనను ప్రధానోపాధ్యాయురాలువి.ఉషశ్రీప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు సోషల్ ఉపాధ్యాయుల





ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించి పోటీలలో గెలిచిన విద్యార్థులకు మరియు ఉత్తమ ప్రాజెక్టు చేసిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఉపాధ్యాయులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పామిడిలో ఘనంగా “75వ రాజ్యాంగ దినోత్సవం” కార్యక్రమం
### -పాల్గొన్న కుల సంఘాల నాయకులు,ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు జనసైనికులు




జనసముద్రంన్యూస్, నవంబర్ 26.

స్థానిక పామిడి పట్టణం నందు ఉన్న ఎద్దులపల్లి సర్కిల్లో లో నవంబర్ 26, 1949వ సంవత్సరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దడం జరిగినది. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు ను వినియోగించే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారు. అదేవిధంగా కుల మతాలకు రాజ్యాంగంలో హక్కు కలిగి రిజర్వేషన్లు అయితేనేం కానీ రాజకీయ పరంగా అయితే కానీ ప్రతి పౌరుడికి రాజ్యాంగం వర్తిస్తుందన్నారు.భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం. మన హక్కులను కాపాడుకుందాం.

మన రాజ్యాంగాన్ని రక్షించుకొని, ప్రజా హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత, ప్రతి ఒక్కరిపై ఉందని దళిత ప్రజా సంఘాల నాయకులు అన్నారు. నేటికీ 75 సంవత్సరాలు స్వతంత్ర భారతదేశంలో దళిత బహుజనులకు స్థానం లేదని ప్రజలు అస్తిత్వానికి గురవుతున్నారని కుల, మత తరతమే బేధాలు లేకుండా ఉండవలసిన దేశంలో నేటికీ కుల వ్యవస్థ తాండవ మాడుతుందని బడుగు బలహీన ప్రజలు వారి హక్కులను కోల్పోయే విధంగా నేటి పాలకులు వ్యవహరిస్తున్నారని రాజ్యాంగం సూచించిన సూత్రాలకి విభిన్నంగా వారు వ్యవహరిస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో, కుల సంఘ నాయకులు,బహుజన పార్టీ వెంకట, మాల మహానాడు చలపతి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు సాకే గోవిందు, జనసేన పార్టీ సీనియర్ కార్యకర్తలు,నక్కల రామాంజనేయులు, సూర్యనారాయణ, వీర ప్రతాప్, మధు, బిజెపి లక్ష్మీ దేవమ్మ, ఎమ్మార్పీఎస్ కుమార్ స్వామి, సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడితే ఉద్యోగాలు పోవడం..!! జైలుకు వెళ్లడం తథ్యం..!!
### అన్నమయ్య జిల్లా... “పిడి టి వెంకటరత్నం”... హెచ్చరిక..!!

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ నవంబర్ 26 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని రైల్వే కోడూరు పట్టణం నందు శ్రీ శక్తి భవనం లో ఈరోజు డ్వామా పిడి టి వెంకటరత్నం అధ్యక్షతన రైల్వేకోడూరు చిట్వేలు మండలం ఏపీవోలతో మరియు ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం జరిగింది... పి డి వెంకటరత్నం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పనుల గురించి కొన్ని సూచనలు తెలియజేశారు, మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏపీవోలు గ్రౌండ్ లెవెల్ వెళ్లి ఉపాధి హామీ పనులు, పర్యవేక్షించాలని తెలియజేశారు, అవినీతికి ఎవరైనా పాల్పడితే ఉద్యోగాలు పోవడమే కాకుండా జైలుకు వెళ్లడం తధ్యమని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పీడీ ఎం ప్రతాప్ మరియు ఏపీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఇతరులు పాల్గొన్నారు





Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram